ఆరోగ్యశ్రీలో అతి పెద్ద మైలురాయి..
ఇక నుండి..
డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద
రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం
...ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..
ప్రతి ఇంటికీ వెళ్ళి ఆరోగ్యశ్రీ పై మరింత అవగాహన కల్పిస్తూ..
కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM
18-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 318, పేజీలు : 10+4 వెల : 6.50

వైద్య రంగంలో
కేవలం సంస్కరణలపై
ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం
చేసిన, చేస్తున్న మొత్తం వ్యయం
దాదాపు
రూ. 32,279 కోట్లు

పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో మరిన్ని మెరుగులు దిద్దుతూ .. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి మరింత జీవం పోస్తూ..


## ఆరోగ్యశ్రీలో అతి పెద్ద మైలురాయి..

# ఇక నుండి.. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం

...ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

ప్రతి ఇంటికీ వెళ్ళి ఆరోగ్యశ్రీ పై మరింత అవగాహన కల్పిస్తూ..

## కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

"డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" క్రింద చికిత్సల వ్యయ పరిమితి రూ. 25 లక్షలకు పెంపు, మరింత మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్ధిదారులకు దిక్సూచిలా పనిచేసే ఆరోగ్య శ్రీ యాప్ ను ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ లో డౌన్ లోడ్ చేయించే కార్యక్రమం, ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి, ఎక్కడకు వెళ్లాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే ఇలాంటి సందేహాలన్నింటిని వివరంగా ప్రతి ఇంటిలోనూ వివరించే కార్యక్రమానికి నాంది పలుకుతూ.. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుండి నేడు లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నేటి నుండి కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికీ పంపిణీతోపాటు ప్రతి ఇంటిలో కనీసం ఒక్కరికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ అయ్యేలా చూడనున్న ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, మహిళా పోలీసులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు.. తద్వారా 1.48 కోట్ల కుటుంబాలకు మరియు 4.25 కోట్ల మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ సేవలపై విస్తృతంగా పూర్తి అవగాహన..!

## కొత్త ఫీచర్లతో మెరుగైన ఆరోగ్యశ్రీ కార్డులు

- ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్, లబ్ధిదారుని ఫొటో, కుటుంబ యజమాని పేరు, ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్ధిదారుని ఆరోగ్య వివరాలతో ABHA ID..
- ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ తో లాగిన్ అవ్వడం ద్వారా రోగి చేయించుకొనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, తీసుకుంటున్న వైద్యం, చికిత్సలు, డాక్టరు సిఫార్సులు, సమీపంలోని ఆసుపత్రులు, ఆ ఆసుపత్రులకు చేరేందుకు గూగుల్ మాప్స్ ద్వారా అనుసంధానించబడిన మార్గాలు, ఆరోగ్య మిత్ర కాంటాక్ట్ నెంబర్లు తెలుసుకునే వెసులుబాటు.. తద్వారా రోగి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లకు, సిబ్బందికి పూర్తి అవగాహన.. మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు మార్గం సులభతరం..




## వైఎస్సార్ ఆరోగ్య ఆసరా

దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకొని తిరిగి పనుల్లోకి వెళ్లే వరకు వారి జీవనోపాధికి ఎలాంటి లోటు లేకుండా రోజుకు రూ. 225ల చొప్పున నెలకు రూ. 5,000, రెండు నెలలైతే రూ.10,000లు అలా ఎన్నిరోజులైనా డాక్టర్ల సూచన మేరకు

**ఆరోగ్య ఆసరా**

అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిన జగనన్న ప్రభుత్వం..
ఇప్పటి వరకు 25,27,870 మందికి అందించిన లబ్ధి
రూ.1,310 కోట్లు..

గత ప్రభుత్వంలో ఏటా సగటున కేవలం రూ.1,034 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిన దుస్థితి నుంచి ..

"డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ", "వైఎస్సార్ ఆరోగ్య ఆసరా" మీద ఏడాదికి రూ.4,100 కోట్లకు పైగా ఖర్చు చేసిన మన జగనన్న ప్రభుత్వం..

క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు ఎలాంటి పరిమితులు లేకుండా నాలుగున్నర సంవత్సరాల కాలంలో వీటి మీద రూ.1,897 కోట్లు వ్యయం చేసిన జగనన్న ప్రభుత్వం..

వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న మొత్తం వ్యయం దాదాపు రూ. 32,279 కోట్లు ..

"డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" కి సంబంధించి ఏ రకమైన ఇబ్బందులున్నా
**జగనన్నకు చెబుదాం**
1902
టోల్ ఫ్రీ నంబర్ లేదా
104/14400



జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్




వైద్య సేవలు అందుకుంటున్న మహిళ



ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్



ఆరోగ్యశ్రీ క్రింద నెట్ వర్క్ ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్యం

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి..

ఇది ప్రాణం విలువ తెలిసిన జగనన్న ప్రభుత్వం..

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్స వ్యయ పరిమితి రూ.25 లక్షల వరకు పెంపు, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్ లోడ్ కార్యక్రమాన్ని 18 డిసెంబర్, 2023న మధ్యాహ్నం 11 గం.లకు సీఎం క్యాంపు కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆరోగ్యశ్రీలో అతి పెద్ద మైలురాయి..

# ఇక నుండి.. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం

...ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

ప్రతి ఇంటికీ వెళ్ళి ఆరోగ్యశ్రీ పై మరింత అవగాహన కల్పిస్తూ..

## కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

## జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2

- ఫేజ్ -2లో భాగంగా 1 జనవరి, 2024 నుండి ప్రతి వారం గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఒక గ్రామ సచివాలయంలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వారం ఒక వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు..
- ఫ్యామిలీ డాక్టర్ సూచన మేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుండి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు మందులు చేరవేసి అక్కడి నుండి ఏఎన్ఎంల ద్వారా సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు నేరుగా ఇంటి వద్దనే WHO/GMP ప్రమాణాలు గల మందులు ఉచితంగా అందించే ఏర్పాటుకు శ్రీకారం..
- మందులు అయిపోయిన తర్వాత వాటి కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా విలేజ్ హెల్త్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్‌తో అనుసంధానం చేసి నేరుగా డోర్ డెలివరీ చేసే సదుపాయం..

## ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్..

.. వ్యాధి నివారణ సేవల్లో (ప్రివెంటివ్ హెల్త్ కేర్) దేశానికే రోల్ మోడల్‌గా..

గత ప్రభుత్వంలోలా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీ ఊరిలోనే మీ వద్దనే ఉచిత వైద్యం అందించేలా, దేశంలో ఎక్కడా లేని విధంగా..

ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్, ప్రతి మండలానికి కనీసం రెండు పి.హెచ్.సి.లు, ప్రతి పి.హెచ్.సి లో ఇద్దరు డాక్టర్లు, ఒక 104 వాహనంతో అనుసంధానం.. ఒక డాక్టర్ పి.హెచ్.సి లో ఉంటే మరొక డాక్టర్ ప్రతిరోజు తనకు కేటాయించిన గ్రామాలలోని డా. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్యసేవలు అందిస్తున్నారు..

## కొత్తగా 53,126 వైద్య సిబ్బంది నియామకం.. నిరంతరాయంగా ఖాళీల భర్తీ..



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశ్యంతో కొత్తగా 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించిన జగనన్న ప్రభుత్వం.. సగటున దేశంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల కొరత 61 శాతంగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 4 శాతం మాత్రమే కావడం మనందరికీ గర్వకారణం..

| గత ప్రభుత్వం.. | మన ప్రభుత్వం.. |
|---|---|
| అరకొరగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు.. ప్రాణాలు నిలుపుకోవడానికి ప్రజలు అప్పులు చేయాల్సిన దుస్థితి.. క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రత్యేకంగా ఏవిధమైన వెసులుబాటు లేదు.. ఆరోగ్యశ్రీ కోసం ఏటా చేసిన వ్యయం కేవలం రూ. 1,034 కోట్లు.. | మన ప్రభుత్వంలో వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన చికిత్సలకు ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యం అందించాలనే తాపత్రయంతో.. చికిత్స వ్యయ పరిమితి రూ. 25 లక్షల వరకు పెంపు.. క్యాన్సర్ వ్యాధికి ఎలాంటి పరిమితి లేకుండా ఉచిత చికిత్స.. డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పై మన ప్రభుత్వం ఏడాదికి చేసిన వ్యయం రూ.4,100 కోట్లు .. |
| 1,059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ పరిమితం.. మానవతా దృక్పథం మాటే లేదు.. | వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన వైద్య ప్రక్రియలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేరుస్తూ చికిత్సల సంఖ్య 3,257 కి పెంపు.. రాష్ట్ర పరిధిలో రోడ్డు ప్రమాదాలకు గురైన ఇతర రాష్ట్రాలకు చెందిన బాధితులకు డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు లేనప్పటికీ నెట్ వర్క్ ఆస్పత్రుల్లో ఉచితంగా నగదు రహిత చికిత్స.. |
| ఆరోగ్యశ్రీ కింద నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్య 748 మాత్రమే.. ఇక బిల్లుల మాట దేవుడికెరుక.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై మెట్రో నగరాల్లో క్యాన్సర్, గుండె జబ్బులు, చిన్న పిల్లల జబ్బులు వంటి 3 స్పెషాల్టీస్‌లో మాత్రమే 72 ఆస్పత్రులలో అందుబాటు.. | నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్య 2,309 కి పెంపు.. ఆరోగ్యశ్రీ సేవలు పొందిన వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న తర్వాత ఆసుపత్రులకు క్రమం తప్పకుండా బిల్లుల చెల్లింపు.. గత ప్రభుత్వ బకాయిలు రూ. 680 కోట్లు కూడా మన ప్రభుత్వమే చెల్లించింది.. హైదరాబాద్ లో 85, బెంగళూరులో 35, చెన్నై లో 16 ఆసుపత్రులలో 716 ప్రొసీజర్లలో మెరుగైన చికిత్సలు.. రాష్ట్రం వెలుపల మొత్తంగా 204 ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు. |
| ఆరోగ్య ఆసరా లాంటి పథకం లేనేలేదు.. | వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా రోజుకు రూ. 225 చొప్పున నెలకు రూ. 5,000 లు.. అలా ఎన్నిరోజులైనా డాక్టర్ల సూచన మేరకు "ఆరోగ్య ఆసరా" అందిస్తూ ఇప్పటివరకు 25,27,870 మందికి రూ.1,310 కోట్ల లబ్ధి.. |
| అతి స్వల్పంగా అంబులెన్స్ సేవలు.. ప్రాణాపాయ స్థితిలో ఉన్నా గంటల తరబడి అంబులెన్స్ కోసం వేచి ఉండాల్సిన దుస్థితి.. | ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104,108 సేవల కోసం కొనుగోలు.. 500 తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలతో కలిపి 2,204 వైద్య వాహనాలు అందుబాటులో.. |
| మందులు కూడా అరకొరగానే ఆస్పత్రుల్లో అందుబాటు.. అవీ నాణ్యత లేనివి.. | WHO/GMP ప్రమాణాలు కలిగి అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి.. |
| గతంలో పేదవారు ఆసుపత్రులకు వెళ్లడానికి రవాణా ఛార్జీలు ఇవ్వాలన్న ఆలోచనే లేదు.. | జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల నుంచి ఆసుపత్రులకు రిఫర్ చేసిన వారికి ఆరోగ్యశ్రీ క్రింద ఉచితంగా వైద్యం.. ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న అనంతరం వారు తిరిగి ఫాలో అప్ చెకప్ కోసం డాక్టర్ వద్దకు వెళ్లేందుకు రవాణా చార్జీల క్రింద రూ. 300 చెల్లింపు.. |
| మెడికల్ కాలేజీల సంఖ్య అంతంత మాత్రమే.. | అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలోనే ప్రభుత్వ రంగంలో 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం.. ఇప్పటికే 5 కాలేజీలు ప్రారంభం.. |
| విలేజ్, అర్బన్ హెల్త్ క్లినిక్ లు అరకొర.. | రాష్ట్రవ్యాప్తంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్ లు.. పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ హెల్త్ క్లినిక్‌లు.. |
| ఉద్దానం కిడ్నీ బాధితులను పట్టించుకున్న పాపాన పోలేదు.. | రూ. 785 కోట్లతో ఉద్దానం ప్రాంతంలో డా. వైఎస్సార్ సుజలధార సురక్షిత మంచి నీటి ప్రాజెక్ట్, పలాసలో కిడ్నీ రీసెర్చ్ & సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు.. |
| ఏ చిన్న జబ్బు వచ్చినా వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగులు సైతం మండల కేంద్రంలోని పి.హెచ్.సి కి వెళ్లాల్సిన దుస్థితి.. తీరా అక్కడికి వెళితే డాక్టర్లు అందుబాటులో ఉంటారో లేదో తెలియని దిక్కుమాలిన స్థితి.. | మన ప్రభుత్వంలో మన గ్రామంలోనే మన గడప వద్దనే వైద్యం అందేలా విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్.. మన సచివాలయ పరిధిలోనే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లు.. గర్భిణీ స్త్రీలకు మేలు చేస్తూ ఆరోగ్యశ్రీ ఓపీ ప్రొసీజర్లలో TIFFA స్కాన్ మరియు USG స్కాన్ లను సైతం చేర్చిన జగనన్న ప్రభుత్వం.. |
| గిరిజన ప్రాంతాల్లో వైద్యం గాలికొదిలేసిన పరిస్థితి.. హృద్రోగ బాధితులను పట్టించుకున్న దాఖలాలు శూన్యం.. | గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం.. పాడేరు, పార్వతీపురం, నర్సీపట్నం గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు.. తిరుపతి (పిల్లల హార్ట్ సెంటర్), కడప (మానసిక ఆరోగ్య కేంద్రం), పలాస (కిడ్నీ సెంటర్) లలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు.. హృద్రోగ బాధితుల కోసం విశాఖపట్నం, గుంటూరు, కర్నూలులో 3 వైద్య హబ్ లు.. గుంటూరు, కర్నూలు, విశాఖపట్నం, కడప, కాకినాడ, అనంతపురంలో 6 క్యాన్సర్ కేర్ సెంటర్ల ఏర్పాటు దిశగా అడుగులు.. |

## వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 53,02,816 | 11,860 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 25,27,870 | 1,310 |
| 104 సర్వీసులు | 2,84,81,484 | 619 |
| 108 సర్వీసులు | 35,50,644 | 589 |
| తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ | 3,27,289 | 71 |
| డా. వైఎస్సార్ కంటి వెలుగు | 1,13,35,651 | 127 |
| "నాడు-నేడు" లో భాగంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం | | 8,480 |
| ఇప్పటికే ఉన్న 11 మెడికల్ కళాశాలల ఆధునికీకరణ | | 3,820 |
| మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం (సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయగూడెం, దోర్నాల, కడప) | | 518 |
| డా. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్ (భవన నిర్మాణం, మరమ్మతులకు) | | 1,692 |
| సి.హెచ్.సీలు, ఏరియా ఆసుపత్రుల నిర్మాణం, అభివృద్ధి పనులు | | 1,223 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక (దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు) | 52,426 | 1,415 |
| పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ | | 85 |
| కరోనా సమయంలో ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సౌకర్యాలు | | 426 |
| అంగన్‌వాడీలలో గ్రోత్ మోనిటరింగ్ పరికరాలు | | 44 |
| మొత్తం వ్యయం దాదాపు రూ. 32,279 కోట్లు | | |

ఇది ప్రాణం విలువ తెలిసిన జగనన్న ప్రభుత్వం..

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్స వ్యయ పరిమితి రూ.25 లక్షల వరకు పెంపు, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్ లోడ్ కార్యక్రమాన్ని 18 డిసెంబర్, 2023న మధ్యాహ్నం 11 గం.లకు సీఎం క్యాంపు కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని న్యూస్ ఛానల్లలో లైవ్‌లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
18-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 318, పేజీలు : 10+4 వెల : 6.50

ప్రపంచంలోనే అతిపెద్ద డైమండ్ ట్రేడ్ ఎక్స్ఛేంజి ప్రారంభం 5లో
నేడు తిరుమలకు రాష్ట్ర గవర్నర్ నజీర్ 6లో



ఆదివారం హైదరాబాద్‌లో పవన్‌కళ్యాణ్‌తో భేటీ అయిన చంద్రబాబు నాయుడు

## చంద్రబాబు, పవన్ భేటీ

### సీట్ల సర్దుబాటు, ఉమ్మడి మేనిఫెస్టోపై చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 17:** తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదివారం రాత్రి మాదాపూర్‌లోని జనసేన అధినేత పవన్ కల్యాణ్ నివాసానకి వెళ్లారు. వచ్చే ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు, మేనిఫెస్టో రూపకల్పన తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించిన్నట్లు సమాచారం. తాజా రాజకీయ పరిస్థితులు,వైఎస్సార్సీ విముక్త ఆంధ్రప్రదేశ్ దిశగా చర్చలు జరిగిందని జనసేన పార్టీ ట్విట్టర్(ఎక్స్)లో తెలిపింది. ≫7

# స్వయం ఉపాధిలో యువతకు చేయూత

### • నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కార్యాచరణ • చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు • ఈ పరిశ్రమల ఉత్పత్తులకు ప్రభుత్వ భరోసా: సిఎం జగన్



**విజయవాడ, డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధిరంగంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలను చేపట్టినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కార్యాచరణ జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాల పట్ల యువతకు మంచి అవగాహన కల్పించడమే కాకుండా, వారు అన్ని విధాలుగా స్థిరపడేందుకు చర్యలుండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉద్యోగ అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకుని రావడానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యవస్థను ప్రోత్సహించాలన్నారు. ఉపాధి ప్రాధాన్యతతో కూడిన విద్యను అందిస్తున్న క్రమంలో ఆయా నిపుణతా రంగాలకు చెందిన యువతీ,యువకులకు అండగా నిలవాలని సిఎం జగన్ అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా పలు విప్లవాత్మకచర్యలు,సంస్కరణలను చేపడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వం స్థూల, చిన్న,.మధ్య తరహా పారిశ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. యువతలో వృత్తి నైపుణ్యం పెంచడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలన్నారుపరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖ పట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలన్నారు. మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం, వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలుఅంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా చేర్చారు. పాలసీని కచ్చితంగా అమలు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా అభివృద్ధికి పూర్తిగా ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులకు సిఎం జగన్ సూచించారు. అంతేకాకుండా ఈ పరిశ్రమల ఉత్పత్తికి ప్రభుత్వ పరమైన భరోసా కల్పించాలన్నారు. ఉత్పత్తుల మార్కెటింగ్‌లోను ప్రభుత్వ సహకారం ఉండాలన్నారు. ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు. అందులోను నాలుగు శాతం ఎస్సీ, ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతాయని స్పష్టం చేసారు. ఎంఎస్ఎంఈలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు ≫7

# కాపులకు అండగా ఉంటాం

### పేదలకు కూడు, గూడు కోసమే టిడిపిని స్థాపించిన ఎన్టీఆర్

### పంచగ్రామాల సమస్యలు పరిష్కరిస్తాం: లోకేష్

### పెందుర్తి, గాజువాకలో 'యువగళం'



ఆదివారం పెందుర్తి నియోజకవర్గం పరవాడలో జరిగిన యువగళం పాదయాత్రలో డ్వాక్రా మహిళలు లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**విశాఖపట్నం,డిసెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆదివారం పెందుర్తి, గాజువాక నియోజకవర్గాల్లో లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా సాగింది. పెందుర్తి నియోజకవర్గం పరవాడ మార్కెట్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ పాదాల చెంత తెలుగువారి ఆత్మగౌరవం బందీగా మారిన సమయంలో ప్రపంచానికి తెలుగువారమని కాలర్ ఎగురేసుకొని తిరిగేలా చేసిన మహానీయుడు స్వర్గీయ ఎన్టీఆర్‌ని కొనియాడారు.

పేదవాడికి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ కల్పించాలన్న లక్ష్యంతో రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, పక్కాగృహాల నిర్మాణం వంటి కార్యక్రమాలకు ప్రారంభించి, విజయవంతంగా అమలు చేశారన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమాన్లు పాల్గొన్నారు. అనంతరం పెందుర్తి నియోజకవర్గం పరవాడలో జరిగిన యువగళం పాదయాత్ర సందర్భంగా డ్వాక్రా మహిళలు లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. మా గ్రామంలో డ్వాక్రా మహిళలకు ఆసరా డబ్బులు గ్రూపులకు జమకాలేదని, ఈ ప్రభుత్వంలో మహిళలకు చేసిందేమీ లేదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. ≫7

### జనసేన పార్టీ కాదు..

## అదో టెంట్ హౌస్

### మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ, డిసెంబరు17, ప్రభాతవార్త ప్రతినిధి:**పవన్ కళ్యాణ్ జనసేన రాజకీయ పార్టీ కాదని, అదో టెంట్ హౌస్ మచిలీపట్టణం ఎంఎల్ఏ, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) పునరుద్ఘాటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేనను పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీకి అద్దెకు ఇచ్చారని ఆరోపించారు. మన ఇళ్లల్లో పండుగలు, పబ్బాలు, వేడుకలు చేసుకునేందుకు షామియానాలు, కుర్చీలు అద్దెకు తెచ్చుకుంటామన్నారు. పవన్ కళ్యాణ్ తన పార్టీని లీజుకు ఇస్తుంటాడన్నారు. పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర ప్రజలపై ప్రేమలేదన్నారు. వారి సంక్షేమంపై ఆలోచనే లేదన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు మనుగడ కోసమే పనిచేస్తున్నాడన్నారు. అందుకే తన పార్టీని దీర్ఘకాలం పాటు చంద్రబాబుకు అద్దెకు ఇచ్చాడన్నారు. పవన్ కళ్యాణ్, ఆయన కుటుంబ సభ్యులు తెలంగాణ లోనే ఓటేస్తారన్నారు. రాజకీయాలు మాత్రం ఏపీలో చేస్తుంటారన్నారు. తాను మాత్రం చనిపోయినా ఎపిలోనేనన్నారు. తమ శవాలను పూడ్చినా ఎపిలోనే అని నాని వ్యాఖ్యానించారు. సిఎం జగన్ పార్టీలో అన్ని విధాలుగా ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. తనకు కీలకమైన మంత్రి పదవిని ఇచ్చారన్నారు. తాను మంత్రిని ≫7

# సిపిఎం రూటు ఎటు?

### ఒంటరి పోరా? ఇతర పార్టీలతో పొత్తులా?

### 16 అసెంబ్లీ, మూడు లోక్ సభ స్థానాలపై సిపిఎం దృష్టి

### టిడిపి అధినేత చంద్రబాబు స్నేహం ఎవరితో..?

**అనంతపురం, డిసెంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్న నేపథ్యంలో సిపిఎం పార్టీ వ్యూహం ఏమిటీ..? రాష్ట్రంలో ఒంటరి పోరునా..? ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకొని సిపిఎం ఎన్నికల బరిలో దిగుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో ఇప్పుడే చెప్పలేమంటున్నారు. సిపిఎం నేతలు, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పాటు పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలో దిగాలని సిపిఎం కూడా యోచించింది. అయితే సిపిఎం వారు కోరిన కొన్ని సీట్లు కూడా ఇచ్చేందుకు కూడా కాంగ్రెస్ నేతలు మొండికేశారు. దీంతో ఒక సీట్ ఇచ్చినాక ఆంగ్రెస్ పొత్తుపెట్టుకుని తెలంగాణలో సిపిఐ బరిలో దిగింది. అయతే సిపిఎం మాత్రం తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ ఎన్నికల్లో సిపిఐ స్థానాన్ని గెలుచుకోగా సిపిఎం ఒంటరి పోరు ఓట్లు బాగా సాధించింది. కానీ ఒక స్థానంలో కూడా గెలవలేదు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికల్లో సిపిఐ, సిపిఎంలు టిడిపితో పొత్తు పెట్టుకుంటాయా లేదా అన్నది ప్రధానంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో జనసేనతో పొత్తుంది. ఇదే సమయంలో జనసేన ఏపిలో తెలుగుదేశంతో పొత్తుపెట్టుకుంది. జనసేన-టిడిపి కూటమి కలిసి ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ కూటమిలో బిజెపి చేరుతుందా లేదా..? అన్నది సస్పెన్స్‌గా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో టిడిపి, జనసేనతో కలిసి సిపిఐ పని చేసేందుకు, పొత్తు పెట్టుకునేందుకు ఆసక్తి చూపుతోంది. తమకు ఫలానాకావాలని సిపిఐ అడిగినా పొత్తులో భాగంగా రెండు మూడు స్తానాలు ఇచ్చినా సర్దుకుపోయే అవకాశం ఉంది. ఒంటరిగా పోటీ చేయాలంటే రాష్ట్రంలో దాదాపు 25పైగా అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికల బరిలో దిగేందుకు సిద్దం కావాలని గత అక్టోబర్, నవంబర్ నెలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల్లో సిపిఐ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిలో వేచి చూసి దూరంలో బిజెపి అధిష్టానం వ్యవహరిస్తున్న టిడిపి కూటమితో పొత్తు ఉంటుందా ఉండదా అన్నది చెప్పలేని పరిస్థితి కామ్రేడ్‌లో ఉంది.

**16 శాసనసభ స్థానాలపై సిపిఎం కన్ను :**

ఇతర పార్టీలతో పొత్తు లేకుండా రాబోయే ఎన్నికల బరిలో దిగితే 16 శాసనసభ స్థానాలు, మూడు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని సిపిఎం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నెల్లూరు, కర్నూలు, అరకు పార్లమెంట్ స్థానాలతో ≫7


## ప్రభుత్వ ఆధ్వర్యంలో 20న

# సెమీక్రిస్మస్ వేడుకలు

### హాజరుకానున్న సిఎం జగన్

**విజయవాడ డిసెంబరు 17 ప్రభాత వార్త ప్రతినిధి:** ఈ నెల 20న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న సెమి క్రిస్మస్ వేడుకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరు కానున్నాదృష్ట్యా కార్యక్రమం విజయవంతం చేసేలా త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న సెమిక్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 20వ తేదీన సెమిక్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరుకానున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, వివిధ చర్చిలకు చెందిన ఫాదర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు వేడుకలలో భాగస్వాములు కానున్నారన్నారు. వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసే సుమారు 2,500 మందిచర్చి ఫాదర్లతో పాటు 5 వేల మందికి పైగా క్రైస్తవ సోదర, సోదరీమణులు హాజరు కానున్న దృష్ట్యా తగిన సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థీతులను దృష్టిలో పెట్టుకొని వేడుకల ప్రాంగణంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కార్పోరేషన్ అధికారులను సూచించారు. ప్రధాన వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు క్రైస్తవ సోదర



సోదరీమణులు క్యాండిల్ లైట్ ను నిర్వహించనున్నారని ఇందుకు తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు అగ్ని మాపక పరికరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు వేదిక పై ఆశీనులయ్యే రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లకు తగిన విధంగా సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు అందజేయనున్నా దృష్ట్యా అవసరమైన ఏర్పాట్లు చేయాలని మైనార్టీ సంక్షేమ శాఖ ఈధికారులను ఆదేశించారు. మైనార్టీస్ కమీషన్, ఏపి క్రిస్టమన్ (మైనార్టీస్) ఫైనాన్స్ కార్పోరేషన్, ఆర్సియం, సిఎస్ఐ, బాప్టిస్ట్, బిషప్ లూథరన్, సాల్వేషన్ ఆర్మీ, ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ తదితర సంస్థల మత పెద్దలు, చర్చ్ ఫీదర్ల సమన్వయంతో క్రిస్మస్ వేడుకలు విజయంతం చేసేందుకు స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



ఆదివారం నందిగామ సామాజిక సాధికార బస్సు యాత్రలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మంత్రిమేరుగ తదితరులు

# అన్ని సీట్లలో వైఎస్సార్సీ గెలుపు

### మళ్లీ జగన్ సర్కార్ ఖాయం: మంత్రి మేరుగ నాగార్జున

### ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు పాలనలో 70 శాతానికి పైగా అవకాశం

### నందిగామ సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రులు

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చేఎన్నికల్లో వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజామద్దతుతో మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,మంత్రులు మెరుగు నాగార్జున,జోగి రమేష్‌లు స్పష్టం చేసారు.రాష్ట్రంలోని మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాల్లోను వైఎస్సార్సీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,అగ్రవర్ణపేదల ఇక్కట్లును గమనించి సంక్షేమపథకాల ద్వారా అండగా నిలిచిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో ఆదివారం సాయంత్రం సామాజిక సాధికార యాత్ర జరిగింది.అనుహ్యంగా భారీగా నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి జనం తరలి వచ్చారు.వీరిలో అధికశాతం బిసి వర్గాలవారు,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,అగ్రవర్ణ పేదలకు సంబంధించిన వారున్నారు.సాధికార యాత్రకు స్థానిక ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సి డాక్టర్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై వైఎస్సార్సీ కార్యకర్తలు సామాజిక యాత్రకు వచ్చిన మంత్రులు,శాసనసభ్యులు ఘనస్వాగతం పలికారు. డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లలో సిఎం జగన్ అందించిన సహకారంతో రాజకీయంగా అత్యంత చైతన్యవంతమైన నందిగామ నియోజకవర్గంలో అనుహ్యమైన అభివృద్ధిని సాధించామన్నారు.దాదాపు 30ఏళ్లగా టిడిపి ప్రాతినిధ్యంలో జరుగని అభివృద్ధి ఇక్కడ జరిగిందన్నారు.

100పడకల ఆస్పత్రి,ఆర్డీవో కార్యాలయం,గ్రామీణ ప్రాంతాల్లో అనేక సదుపాయాలు అందుబాటులో వచ్చాయనా న్నరు.రాజకీయంగా తప్ప గత ప్రజాప్రతినిధుల దుశ్చర్యలకు సీఎం జగన్ పాలనలో అడ్డకట్టపడిందన్నారు. సీఎం జగన్ సహకారంతో నందిగామ పట్టణాన్ని నవనందిగామగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఎన్టీఆర్(సీఎం)'రోడ్డును విజయవాడ బిసెంట్‌రోడ్డుకు దీటుగా తీర్చిదిద్దామన్నారు.గాంధీసెంటర్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిదా మన్నారు, అభివృద్ధికి నోచని పట్టణాన్ని అత్యంత ప్రణాళికయుతంగా తీర్చిదిద్దామన్నారు. ప్రజా సహకారంతో తాము చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డకట్టవేయాలని టిడిపి నాయకులు పలు కుట్రలు చేసారన్నారు.సీఎం జగన్ స్ఫూర్తితో ప్రజలు ఇచ్చిన ఆత్మస్థయిర్యంతో అభివృద్ధి కార్యక్రమాల్లో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.సభలో కీలక ప్రసంగం చేసిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ దేశంలోనే ముస్లింలకు రిజర్వేషన్ తొలిసారి కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అన్నారు. తన తండ్రి ముస్లిముల సంక్షేమానికి తాను ప్రాధాన్యతను ఇచ్చామ న్నారు. గత ప్రభుత్వంలో ముస్లింలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ అయిన తనను ఉపముఖ్యమంత్రిగా చేసారన్నారు. తమ పార్టీద్వారా నలుగురు ముస్లిం ఎంఎల్‌ఏలను,ఎంఎల్‌సీలను గెలిపించు కున్నా మన్నారు.ముస్లిం మహిళా ఎంఎల్‌సీని శాసనమండలి ఉప చైర్మన్ చేసారు.రాష్ట్రంలో నామినేటేడ్ పదవుల్లో 55శాతం దాకా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,మహిళలకు అవకాశం కల్పించామన్నారు. అన్ని రంగాల్లో సాధికారితను కార్యచర ≫7



సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు హాజరైన అశేష జనసందోహం

### రసాయన ఫ్యాక్టరీలో

# భారీ పేలుడు

### 9 మంది మృతి



**ముంబయి, డిసెంబరు 17:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఆదివారం తెల్లవారుఝామున ఘోర ప్రమాదం సంభవించింది. సోలార్ కంపెనీ భారీ పేలుడు సంభవించి 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో మరో ముగ్గురు గాయపడ్డారు. బజార్‌గావ్ గ్రామంలో సోలార్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో ఉదయం షిష్ట కోసం 12 మంది మంది కార్మికులు విధులకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లోప్యాకింగ్ చేస్తుండగా రసాయన ద్రావణంలో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా పేలుడు సంభవించి చుట్టుపక్కల ఉన్న కార్మికులు చెల్లాచెదురయ్యారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందు కున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నాగ్‌పూర్ ఎస్పీ హర్ష పోడార్మా మాట్లాడుతూ ప్రమాదసమయానికి అక్కడ 12 మంది కార్మికులు ఉన్నారని చెప్పారు. కాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లో ప్యాకింగ్ చేస్తున్న సమయంలో ఘటన జరిగిందన్నారు. ఈ ఘటనకు సంబం ధించి దర్యాప్తు జరుగుతోందని అన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని పేర్కొన్నారు.

వార్త

మనుషుల్ని యధాతథంగా అంగీకరించాలి. పలానా రకంగా ఉంటేనే అంగీకరిద్దాం అనికాదు. -డెని

-ఫ్రాంజ్ స్క్యూబర్ట్

# సంకీర్ణ కూటమికి ఎన్నికల పరీక్ష!

ఆర్థిక సంక్షోభంతో అంతర్జాతీయ సంస్థల ఆర్థిక తోడ్పాటు కోసం నిన్నమొన్నటి వరకూ దేశ విదేశాలు తిరిగిన దాయాది దేశం ఇప్పుడు ఎన్నికల సంక్షోభంలో కొట్టుమిట్టాడు తోంది. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ దేశంలో ఎన్నికలు సకాలంలో నిర్వహించేటట్లు చూడాలని దాఖలుచేసిన పిటిషన్‌పై లాహోర్ హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఎన్నికలు నిర్వహించాలని ఇచ్చిన తీర్పుపై కోర్టుధిక్కార పిటిషన్‌ను పిటిఐ నేతలు దాఖలు చేయడంతో ఇతర ప్రత్యేక అధికారులను ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణాధికారులుగా నియమించాలంటూ జారీచేసిన ఉత్తర్వులను సుప్రీం కొట్టివేసింది. తాము ఏ సమయంలో అయినా సరే ఎన్నికల నిర్వహణకు సిద్ధమేనని పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ లాహోర్ హైకోర్టు ఉత్తర్వులను రద్దుచేయాలని ప్రత్యేక పిటిషన్ దాఖలు చేయడంతో పాక్ సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులను కొట్టివేసి ఎన్నికలకు సిద్ధం చేయాలని ఎన్నికల సంఘానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పదవీచ్యుతి ద్వారా గద్దెదిగిన ఇమ్రాన్ తనను గద్దెదించడంలో అమెరికా కీలకపాత్ర పోషించిందని, విదేశీ శక్తులు పనిచేసాయని కూడా అప్పట్లో ఆరోపించారు. అంతేకాకుండా ఇమ్రాన్ అరెస్టు తర్వాత పిటిఐ కార్యకర్తలు ఉద్రేకంతో మిలిటరీ స్థావరాలు కేంద్రకార్యాలయాలపైనా దాడులకు తెగబడ్డారు. ఈ ఘటనలు పక్కన పెడితే ప్రస్తుతం పాకిస్థాన్‌లో 13 రాజకీయ పార్టీల సంకీర్ణ కూటమి ప్రభుత్వం నడుస్తోంది వీటిలోప్రధానంగా పాక్ మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ ఆధ్వర్యంలోని ముస్లిం లీగ్ నవాజ్ ఒక పార్టీ అయితే బేనజీర్ భుట్టో స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ మరోటి. ఈరెండు పార్టీలతోనే ప్రధానంగా ఇమ్రాన్ స్థాపించిన పిటిఐ గట్టిపోటీ ఎదుర్కొంటున్నది. ఇమ్రాన్ హయాంలో చెలరేగిన ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం, నగదు కొరత వంటి వాటిని విస్తృత ప్రచారం చేయడం, తోషాఖానా ఇతర అవినీతి కేసులను ప్రజల్లో విరివిగా ప్రచారం చేయడం ద్వారా పిటిఐ పార్టీని ప్రజల్లో చులకన చేయాలని ఇప్పుడున్న సంకీర్ణ కూటమి చూస్తోంది. అంతేకాకుండా గడచిన ఆరేళ్లలో పాక్‌లో ఉగ్రవాదాన్ని పెంచిపోషించిందన్న అభియోగాలు కూడా పెరిగాయి. వీటన్నింటినీ తమకు అనువుగా మలుచుకోవడం ద్వారా తిరిగి ఎన్నికల్లో పోటీచేసి గెలిచేందుకు ప్రస్తుత సంకీర్ణ కూటమి గట్టి పట్టుదలతో ఉంది. అందుకు తగినట్లుగానే ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని, ఈనెల 20వ తేదీ నుంచే నామినేషన్లు స్వీకరిస్తారని 30వ తేదీవరకూ పరిశీలన జరిపి తర్వాత అనుమతించడం జరుగుతుందని పాక్ ఎన్నికల కమిషన్ ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 13నుంచి బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలోకి వెళతారు. ఫిబ్రవరి 8వ తేదీ ఎన్నికలు జరుగుతాయి.

భారత్ తరహాలోనే నియోజకవర్గాల పునర్విభజన జరిగి ప్రస్తుతం ఉన్న 342 స్థానాలనుంచి ఆరు సీట్లుతగ్గి336 స్థానాలకు ఖరారయ్యాయి. 266 సాధారణ స్థానాలు, 60 స్థానాలు మహిళలు, పది సీట్లు ముస్లిమే తరులకు కేటాయించారు. అంతేకాకుండా సంకీర్ణ కూటమిలోని ప్రధానపార్టీ పిఎంఎల్ నవాజ్‌పార్టీ తన అభ్యర్థిగా నవాజ్ షరీఫ్‌ను ప్రకటిస్తే సంకీర్ణ ఒప్పందం ప్రకారం అధ్యక్ష పదవికి స్వర్గీయ ప్రధాని బేనజీర్ భుట్టో భర్త ఆసిఫ్ ఆలిజర్దారీని నిలిపేందుకు ఒప్పందాలుకూడా చకచకా జరిగిపోయాయి. పాక్‌లో ఇమ్రాన్‌కు ఎదురుగాలి ప్రారంభం అయినప్పటినుంచి సంకీర్ణకూటమి దూకుడుతో ఉంది. మొత్తం 172కేసుల వరకూ ఇమ్రాన్‌ఖాన్‌పై నమోదయ్యాయి. కొన్నిసార్లు అరెస్టు వారంట్లుకూడా జారీ అయ్యాయి. వీటన్నింటినీ న్యాయస్థానాల్లో ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌కు పార్టీపరంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ నేత తప్పనిసరి అని చెప్పాలి. ఎన్నికల కమిషన్ ప్రకటనతో దేశంలోని పార్టీల్లో రాజకీయాలు జోరందుకున్నాయి. ఓ వైపు ఉగ్రవాదం ప్రోత్సహిస్తోందంటూ విదేశీ అగ్రరాజ్యాల నుంచి ఎదురవుతున్న ఒత్తిళ్లకు తోడు దేశంలో కూడా ఉగ్రస్థావరాలు లెక్కకుమించి కొనసాగుతుండటం, ఫ్రాన్స్ కేంద్రంగా పనిచేసే ఆర్థిక ఆంక్షల టాస్క్‌ఫోర్స్ గ్రే జాబితాలో పాకిస్థాన్‌ను ప్రకటించడం వంటిచర్యలతో దాయాదికి ఆర్థిక సంక్షోభం పెరిగింది. అంతర్జాతీయ సంస్థల నుంచి నిధుల సౌల భ్యం మందగించింది. తరచూ ఇతోధికంగా సాయంచేసే సౌదీ అరేబియా, చైనా వంటి దేశాలు ముక్కుపిండి వసూలుచేసే దశకు రావడంతో పాక్‌కుఆర్థిక సంక్షోభం పెరిగింది. అందువల్లనే ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వంటిసంస్థల ఉదారసాయంపైఎక్కువ ఆశలు పెట్టుకుని కొంతవరకూ సాధించుకోగలిగింది. అయినా కూడా పెట్రోలు డీజిల్, గ్యాస్ వంటి నిత్యావసరాలు పాక్‌లో చుక్కలనంటాయి. ప్రజల మన్ననలు పొందాలంటే ఇపుడు దాయాది పాలకులకు ద్రవ్యోల్బణం కట్టడిచేయడం, ధరలను అదుపుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ప్రధాన లక్ష్యాలు. దేశంలో ప్రజల నుంచి ఎక్కువగా నిరసన వ్యక్తం అవుతున్నది కూడా వీటిపైనే. వీటిని ఎంత సాధ్యమైనంతగా కట్టడిచేసి ధరలను అదుపులోకి తీసుకురాగలిగితే ఆ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కడతారు. అలాగే పాకిస్థాన్ ప్రభుత్వ ఏర్పాటులో సైనిక ప్రమేయం కూడా ఎక్కువగానే ఉంటుంది. గతంలో జరిగిన పరిణామాలే ఇందుకు ఉదాహరణ. తిరుగుబాటులతో సైనిక ప్రభుత్వాలు నడిపిన రోజులను ఆ దేశ ప్రజలుఇప్పటికీ మరిచిపోరు. ప్రజాస్వామ్యయుతంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగి ప్రజలకు మేలుచేసే ప్రజోపయోగ పథకాలు అమలుచేస్తేనే పాక్‌లో ఎన్నికైన ప్రభుత్వాలు మనగలుగుతాయి. ఆదిశగా పాలకులు ప్రతిపక్షాలు ఆలోచిస్తేనే దేశంలో బతికి బట్టకడతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

రాజనీతిజ్ఞుడు అవకాశాన్ని సృష్టిస్తే, ఆ అవకాశం రాజకీయ నాయకులను తయారు చేస్తుంది.



జి.ఎస్.హిల్లర్డ్

ఇద్దరితోగాని, ముగ్గరితోకాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

# ప్రజావాక్కు



## చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్** సహా పలునగరాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ పడితే అక్కడే మద్యం దుకాణాలు ఉండడం వల్ల ప్రజలందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం జనావాసాలు, పాఠశాలలు, కళాశాలలు ఉన్న చోట వైన్స్ షాపులు, బెల్ట్‌షాపులు ఉండకూడదు. కానీ ఈ నిబంధనలను కొంత మంది వ్యాపారులు పట్టించుకోకుండా వారి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో మద్యం దుకాణాలు ఉండడం వల్ల అక్కడ గొడవలు, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశముంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి అధికశాతం రాబడి, మద్యం ద్వారానే కొన్నివేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. ముఖ్యంగా పండుగ సమయాల్లో వీటినుంచి వచ్చేఆదాయం మరింత పెరుగుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు జనావాసాలు ఉన్న చోట మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవడం లేదు. దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావునా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలి. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు ఎక్కువగా ఉంటున్నాయి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## నకిలీ వైద్యుల ఆటకట్టించాలి

**వైద్యులు** అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్య కమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారి పేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదు తేదీ, వైద్య విద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈ వెబ్‌సైట్‌ని ప్రతీ ఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్రప్రభుత్వం కొత్తనిబంధనలు జారీచేయడం హర్షణీయం. ఇది దేశప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీవైద్యులను, ఆస్పత్రులను గుర్తించడం సులభమవుతుంది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు లభ్యమవుతాయి.

-జి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

## సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

**రాష్ట్రంలో** పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయి. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలోఉన్నాయి.

-జి.రాములు, కృష్ణాజిల్లా

## సమన్వయ లోపం

గత దశాబ్దకాలంగా దేశంలో సాగిన బిజెపి పాలనకు ప్రత్యామ్నాయ ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎదగకపోగా అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లోకూడా అధికారం కోల్పోతుంది. దానికి సరైన పోల్‌మేనేజ్మెంట్ లేకపోవడంతోపాటుఅంతర్గత కుమ్ములాటలతో పాటు సమన్వయం లోపం కూడా ఉన్నది. ముఖ్యమైన ఇంకో కారణం కొత్తతరం నాయకులను ప్రోత్సహించకపోవడం కూడా ఒక కారణంగా ఉన్నది. దానికి ఉదాహరణగా రాజస్థాన్ ఉదంతాన్ని పేర్కొనవచ్చు. సచిన్ పైలెట్, జ్యోతిరాధిత్యసిందియా లాంటి యువ నాయకులకు బదులు కమల్‌నాథ్ లాంటి వృద్ధ నేతలను ముందుకు తేవడం కూడా ఒక బలమైన కారణంగా ఉంది. అంతేకాదు సెంట్రలిస్టిక్ పాలిటిక్స్ కూడా బలమైన కారణం. మరోవైపు నిక్కచ్చిగా ముఖ్యమంత్రి అభ్యర్థులను మారుస్తూ స్పీడ్‌గా నిర్ణయాలు తీసుకుంటూ గెలిచిన అభ్యర్థి భజన్ లాల్ లాంటి మొదటిసారి శాసనసభ్యునిగా చేసి దూకుడు ప్రదర్శిస్తుంది అదే బిజెపి, కాంగ్రెస్ మధ్య ప్రధాన తేడా.

-భారత అవినాష్, జనగామ

## నిబంధనలు వర్తింపచేయాలి

**అధికారంలోకి** వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది. ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం అవుతుంది. పూర్వపరాలు అన్ని పరిశీలించి అర్హులకు మాత్రమే పథకం అందించేలా చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

## ప్రజా సమస్యలపై స్పందించాలి

**ఒకనాటి** ఒక పాతిక సంవత్సరాల క్రితం సమాచార వ్యవస్థ విస్తరించడానికి టెక్నాలజీ అందుబాటులో లేక చాలా అవరోధాలు ఉండేవి. కానీ నేడు టెక్నాలజీ పెరిగి అన్ని రంగాలతో పాటు సోషల్ మీడియా విస్తృతంగా వాడకం పెరిగాక క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే మీడియాకు అందుతోంది. ఏదిఏమైనా గ్రామాల్లోను, చిన్నపట్టణాల్లోనూ జరుగుతున్న కష్టనష్టాలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, పిల్లలు, ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వెలుగులోకి రావడం లేదని, సామాన్య ప్రజానీకం క్షేత్రస్థాయిలో పడుతున్న అనేక ఇబ్బందులను పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

# రైతుబంధులో ఆశిస్తున్న మార్పు ఏమిటి?

**రైతుల నెలసరి ఆదాయం తెలంగాణ రాష్ట్రంలో 9403 రూపాయలు మాత్రమే అని కేంద్రప్రభుత్వం తన నివేది కలో వెల్లడి చేసింది. కాబట్టి రైతులను మరింత ఆదుకోవాల్సినటు వంటి బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది. కొత్త ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని 15 వేలకు పెంచాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామమే. అలాగే పంటబీమా పథకాల పునరుద్ధరణ, వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా రైతులను మరింతగా ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. కాబట్టి ప్రభుత్వాలు రైతును రాజుని చేసే రోజులు రావాలని ఆశిద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన రెండవ, మూడవ శాసన సభ ఎన్నికలు రైతు బంధు పథకం చుట్టూ తిరిగాయనే చెప్పాలి. రైతుబంధు ఎన్నికల ప్రధాన అస్త్రంగా మారింది కాబట్టే కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు రైతుబంధు పథకం ద్వారా రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని పోటీపడి పెంచేశాయి. రైతులకు పెట్టుబడి సహాయం అందించడానికి ఈ రైతుబంధు పథకాన్ని అప్పటి తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు 2018లో ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులకి పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 69 లక్షల మంది రైతులు ప్రతిసంవత్సరం రెండు విడతలుగా పెట్టుబడి సహాయాన్ని పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు లాంటి పథకాన్ని ప్రవేశపెట్టి తరువాత కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుభరోసాలాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులకి ప్రతి సంవత్సరం పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్నాయి. రైతుబంధు పథకానికి ప్రారంభంలో దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. అయితే రైతుబంధు పథకం ఎందుకు వివాదస్పదమైంది? ఈ పథకంలో మార్పులు చేయాలనే డిమాండ్స్ వస్తున్నాయి. రైతుబంధు పథకం ఎందుకు విడతలుగా సంవత్సరానికి పదివేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది. ఈపథకం అమలులో ఒక ఎకరం ఉన్న రైతుకంటే 10 లేదా అంతకంటే ఎక్కువ ఎకరాల భూమి ఉన్న రైతులకే పెద్దమొత్తంలో పెట్టుబడి సహాయం అందుతుందని ఆరోపణలు వస్తున్నాయి. కానీ వాస్తవంగా సన్నా చిన్నకారు రైతులకే పెట్టుబడి సహాయం ఎక్కువ మొత్తంలో అందాలి కానీ ఈ పథకం ద్వారా ఎక్కువ పెట్టుబడి సహాయం కావలసిన చిన్న రైతులకు తక్కువ సహాయం అందుతుంది. 2021-22లో వ్యవసాయశాఖ విడుదల చేసిన లెక్కల ప్రకారంగా 59.48 లక్షలమంది రైతులు తెలంగాణలో వ్యవసాయం చేస్తున్నారు. వీరిలో ఎకరం నుండి 5 ఎకరాల వరకు భూమి ఉన్నవారు 52.49 లక్షల మందిఅంటే 88.25 శాతం వీరికే రైతుబంధు పరిమితం చేయాలని అనేకమంది నిపుణులు సూచిస్తున్నారు కానీ ప్రభుత్వం ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి కలిగిన 6.99 లక్షల మంది రైతులకు కూడా రైతుబంధు వర్తింప చేయడం ఎందుకు అనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుబంధు ఇవ్వకుండా ఆరు లక్షలకు పైగా కౌలు రైతులకు రైతుబంధు వర్తింప చేస్తే బాగుంటుందనే సలహాలను కూడా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. రైతుబంధు పథకాన్ని పెద్ద రైతులకు భూస్వాములకి, అనుపస్థిత భూస్వాములకి పంటలు పండని వెంచర్స్‌కి, గుట్టలు కొండలు,





బీడు భూములకు, సాగుచేయని భూములకు కూడా పెట్టుబడి సాయం ఇవ్వటం వివాదస్పదమవుతుంది. రైతుబంధులో ఎలాంటి నిబంధనలు లేకపోవడం వలన అనర్హులు పెద్ద మొత్తంలో లబ్ధి పొందుతున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. వందల ఎకరాల భూమి ఉన్న ఎమ్మెల్యేలు ఎంపిలు మంత్రులు, కారు రైతులకి కౌలుదారులకు రైతుబంధు పథకం ద్వారా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. రైతుబంధు పథకం ప్రారంభమైన తర్వాత 11 పర్యాయాలు దరిదాపు 70 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసింది. ఈ పథకం ద్వారా పెట్టుబడి సహాయం పొందే రైతులు ఎవరైన ఉండాలి అనేది ప్రధానమైన అంశం. వ్యవసాయ సాగు వ్యయం పెరుగుతున్న ఈ సమయంలో పెద్ద రైతులు భూస్వాములను ఇలాంటి పథకంలో లబ్ధిదారులుగా మినహాయించి 5ఎకరాల వరకు భూమి ఉన్న రైతులను ఈ పథకం కింద లబ్ధిదారులుగా చేర్చివారికి ప్రస్తుతం ఇచ్చే పెట్టుబడి సహాయం పెంచడం వలన సన్న చిన్నకారు రైతులను మరింత బలోపేతం చేయవచ్చనే అభిప్రాయాలను నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యక్షంగా సేద్యం చేస్తున్న రైతులకు సంస్థాగత రుణాలతో పాటు ప్రభుత్వాలు రైతుబంధు లాంటి ప్రత్యేక పథకాల ద్వారా పెట్టుబడి సహాయం అందించడం అనర్హులను తొలగించి రైతుబంధులాంటి పథకాన్ని సన్నాచిన్నకారు రైతులకే పరిమితం చేయాలనే వాదన బలంగా వినపడుతుంది. రైతుబంధు ద్వారా భూస్వాములకు వ్యవసాయం చేయని భూయజమానులు కూడా పెట్టుబడి సహాయం అందిస్తున్న ప్రభుత్వం వాస్తవంగా సేద్యం చేస్తున్న రైతులను ఎందుకు విస్మరిస్తుందనే విమర్శలు వచ్చినా కౌలు రైతులను రైతుబంధు పరిధిలోకి తీసుకురావాలనే సూచనలు వచ్చినా గతప్రభుత్వం పట్టించుకోలేదు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో దరిదాపుల 6 నుండి 8 లక్షల మంది కౌలు రైతులను కూడా ఈ పథకం పరిధిలోకి తీసుకొస్తామనే హామీని కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీ ఇచ్చినది. కాబట్టి రైతుబంధు పథకంలోకి కౌలు రైతులను కూడా తీసుకురావాలనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పినా తెలంగాణ రాష్ట్రం రైతుఆత్మహత్యలలో దేశంలో నాలుగోస్థానంలో (మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్) నిలబడిందంటే రైతులకోసం ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు లక్ష్యమార్గంలో లేనట్లుగానే భావించాలి. గత ప్రభుత్వం చర్యల వలన తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగిన మాట వాస్తవం. కానీ పంట కొనుగోలులో జాప్యం, పంటకు గిట్టుబాటు ధరలు లభ్యం కాకపోవటం, వ్యవసాయ ఉత్పాదకాల ధరలు పెరగటంవలన వ్యవసాయం లాభసాటిగా మారలేదు. రైతుల నెలసరి ఆదాయం తెలంగాణ రాష్ట్రంలో 9403 రూపాయలు మాత్రమే అని కేంద్రప్రభుత్వం తన నివేదికలో వెల్లడి చేసింది. కాబట్టి రైతులను మరింత ఆదుకోవాల్సినటు వంటి బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది. కొత్త ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని 15 వేలకు పెంచాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామమే. అలాగే పంటబీమా పథకాల పునరుద్ధరణ, వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా రైతులను మరింతగా ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. కాబట్టి ప్రభుత్వాలు రైతును రాజుని చేసే రోజులు రావాలని ఆశిద్దాం. ●

# పర్యావరణ పరిరక్షణ ప్రకటనలకే పరిమితమా?

రుద్రరాజు

పర్యావరణ పరిరక్షణే మా ధ్యేయం, మన సుఖమయ జీవితానికి అన్ని సమకూర్చిన పర్యావరణాన్ని కాపాడుకుందాం. సుస్థిర అభివృద్ధి సాధిద్దాం. భూతాపం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం. కర్బన తటస్థీకరణ సాధిద్దాం అంటూ ప్రతీ పర్యావరణ సదస్సులోను గొప్పగొప్ప శపదాలు చేస్తూ ప్రపంచదేశాలు సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయి. సదస్సు పూర్తికాగానే ఆ సంగతి పక్కన పెట్టేస్తున్నాయి. ఇలా ఒకటి కాదు రెండు కాదు. గత అయిదు దశాబ్దాలుగా గ్రీన్‌హౌస్ వాయువుల కట్టడికి ప్రపంచదేశాలు సమావేశం కావడం తీర్మానాలు, ప్రతిజ్ఞలు చేయడం పరిపాటిగా మారింది. అయితే వాస్తవంలో లక్ష్యాలు మాత్రం అలాగే నిలచి ఉంటున్నాయి. ఈ సందర్భంలో కాప్ 28వ సదస్సుకు దుబాయ్ వేదిక కావడంతో పారిస్ సదస్సు లక్ష్యాల సాధన ఈ వేదికపై సాధ్యంకాదనే నిట్టూర్పు అన్ని దేశాల్లో ఏర్పడింది. ఎందుకంటే ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి చేయగల దేశంలో ఈ కాప్ సదస్సు ఏర్పాటు చేయడం అందునా ప్రపంచంలోనే అతిపెద్దచమురు కంపెనీ సీఈవో అధ్యక్షతన ఈ సదస్సు నిర్వహించడంపై ఎవ్వరికీ శిలాజ ఇంధనాల కట్టడిపై స్పష్టత వస్తుందని నమ్మకం ఏర్పడలేదు. ఇటువంటి సమయంలో 200 దేశాలకు పైబడి పాల్గొన్న ఈ 28వ కాప్ సదస్సులో శిలాజ ఇంధనాలకు స్వస్తి పలుకుదాం అనే సంయుక్త ప్రకటన చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. 2050 నాటికి దశలవారీగా శిలాజ ఇంధనాల వినియోగం పూర్తిగా వదలుకుని నెట్ జీరో స్థితికి చేరుకోవాలని ఈప్రకటన లక్ష్యం. అయితే శిలాజ ఇంధనాలు అనే వాటిలో బొగ్గుతోపాటు చమురు సహజ వాయువులు ఉన్నప్పటికీ ఈ సదస్సులో చేసిన ప్రకటనలో బొగ్గును మాత్రమే బూచిగా చూపించే ప్రయత్నం చేయడం పట్ల భారత్, చైనా వంటి దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎందుకంటే 60 శాతం పైబడిన కర్బన ఉద్గారాలను విడుదలకు కారణమైన చమురు సహజ వాయువులను నామమాత్రంగా చూపిస్తూ 40 శాతం కారణమైన బొగ్గును ప్రధానంగా చూపడం అనేది కేవలం ధనిక దేశాల కుట్ర ఫలితమే అనే విమర్శ అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి రావడం జరిగింది. పైగా ఈలక్ష్యం నెరవేరాలి అంటే బొగ్గు విషయాన్ని వేగంగా నియంత్రించాలి అని సంయుక్త ప్రకటనలో నొక్కి చెప్పడమే కాదు. నూతనంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల నిర్మాణం మీదప్రత్యేక ఆంక్షలు కూడా కొనసాగించాలని ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొనాలని ప్రయత్నించినా చివరకు అభివృద్ధి చెందిన దేశాల నుండి వచ్చిన తీవ్ర అభ్యంతరాలు కారణంగా ఆ ప్రతిపాదనను పక్కనపెట్టారు. వేగంగా శిలాజ ఇంధనాల కట్టడి ప్రకటన చేసి చేతులుదులుపుకుంటే సరిపోదు. అంతే వేగంగా పునరుత్పాదక వనరులు వైపు అడుగులు వేయాలి. దీని కోసం పునరుత్పాదక ఇంధనవనరుల సామర్థ్యాన్ని 2030 నాటికి మూడురెట్లు పెంచాల్సిన అవసరాన్ని కూడా సదస్సులో నొక్కి చెప్పినప్పుడు ఆచరణలో దానికి అనుగుణంగా సాయం చేయవలసిన బాధ్యత మాదేఅనే విషయాన్ని మాత్రం ధనిక దేశాలు చెప్పలేదు. ధనిక దేశాల చర్యలు కారణంగా పేద దేశాలు నష్టపోతున్నాయి. ఈ నష్టాలను పూడ్చడానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు విషయంలో గతంలోనే వచ్చిన ప్రతిపాదన మాత్రం ఈ సదస్సులో మొదటి రోజే చర్చకు రావడం కొంతలో కొంత సంతోషించదగ్గ విషయం. అయితే ఈ నిధికి ఇప్పటివరకూ ధనిక దేశాలు హామీపడిన మొత్తం కేవలం 700మిలియన్ డాలర్లు. నష్టాన్ని భర్తీ చేసేందుకు యేటా 100 బిలియన్ డాలర్లు అవసరపడుతున్న స్థితిలో, అందులో 0.2 శాతం మాత్రమే. సమకూరిన నిధినే అద్భుతంగా చూపడం వలన ఎటువంటి ప్రయోజనం దక్కదు. అరకొర సహాయాన్ని అందించడం వలన నిధులు వృధా అవుతాయి తప్ప ఆశయం ఎప్పటికీ నెరవేరదు. 2030కల్లా యేటా వంద బిలియన్ డాలర్లు సమకూర్చాలన్న కొత్త లక్ష్యం నెరవేరితేనే పేద దేశాలకు ఈనిధి ఎంతోకొంత మేలుచేస్తుంది. మానవమను గడను ప్రమాదంలో పడవేస్తున్న వాతావరణ మార్పు, వివిధ రంగాలపై అది చూపుతున్న దుష్ప్రభావాన్ని లోతుగా చర్చించి, ఈ సదస్సు తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణలో చూసినప్పుడే నిర్దేశిత కాలంలో కర్బనతటస్థత సాధ్యంఅవుతుంది. ఈ సందర్భంలో ఆర్థికసాయం కోసం ధనికదేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటం కాకుండా స్పష్టమైన విధానాన్ని రూపొందించాలన్న ఆఫ్రికన్‌దేశాల విజ్ఞప్తినీ ఈ సదస్సులో పరిగణనలోకి తీసుకోలేదు. ఎన్ని ఉపద్రవాలు సంభవించినా తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప వాతావరణ సమతూక స్థితిని కాపాడేందుకు సంపన్న దేశాలు ముందుకు రావడంలో నేటికీ సందేహిస్తూనే ఉన్నాయి. పెద్దదేశాల పరిస్థితే ఇలా ఉంటే చిన్న, సామాన్య దేశాలు ఉద్గారాల తగ్గింపుకోసం కోట్లాది డాలర్లను ఎలా కేటాయించ గలవు? సమావేశాల ముగింపు కార్యక్రమంలో విడుదల చేసిన ప్రపంచ లక్ష్యాలపై సంపన్న దేశాల పట్టే కనిపించింది. కొన్ని దశాబ్దాలుగా చర్చనీయాంశంగా ఉన్న సాధారణం కానీ విభిన్న బాధ్యతలు సంబంధితసామర్థ్యాల సూత్రం ఈసారి కూడా జిజిఎ లో చోటుచేసుకోలేదు. వాతావరణ ప్రమాద అంచనాలు రూపొందించడం, నివారణకు ప్రణాళికలు తయారుచేయ దం, అమలు చేయడం వంటి అంశాలు ఇప్పటికీ అస్పష్టంగానే ఉన్నాయి. నెట్ జీరో లక్ష్యసాధనకు అభివృద్ధి చెందిన దేశాలు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించిన 100 బిలియన్ డాలర్ల నిధిని ప్రకటనలతో సరి పెట్టకుండా ఆచరణలో చూపాలి. వాతావరణ మార్పులపై గత 27 సదస్సుల్లో కేవలం చర్చలు, తీర్మానాలు చేస్తూ కార్యాచరణలో మాత్రం పూర్తిగా వెనుకబడి ఉన్నాం. ఈ విషయంలో సంపన్న దేశాలే ప్రధానపాత్ర వహించాలి. అమలులో చిత్తశుద్ధి చూపించాలి. ●

# కొత్త పాలనలో విద్యారంగం మెరుగుపడేనా?

అశోక్ ధనావత్

తెలంగాణ స్వరాష్ట్రం అనేక ప్రజా ఉద్యమాల తర్వాత ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. అయితే సుమారు పదేళ్ల తర్వాత కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర మూడో అసెంబ్లీ ఎన్నికలలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన కనీస ఎమ్మెల్యేల సంఖ్యను 64 సీట్లతో అత్యధికంగా సీట్లు సాధించిన ఒకే ఒక పార్టీగా కాంగ్రెస్ ఆవిర్భవించింది. అయితే అందరికీ కాకపోయినా రాష్ట్రంలో ఉన్న కొంతమందికి ఉన్న సందేహం ఏమిటంటే గత యేడాది బై ఎలక్షన్లలో కనీసం డిపాజిట్ దక్కని పార్టీ, క్షేత్ర స్థాయిలో చెప్పుకోదగ్గ కేడర్ కూడా లేని కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలలో ఏవిధంగా ఒకే ఒకపార్టీ అత్యధిక మెజార్టీ ఎమ్మెల్యే సీట్లను గెలుచుకున్నదనేది. అయితే ఈవిజయానికి కారణం కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకత్వమేకాదు, తెలంగాణ విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్నవారు, పౌర హక్కుల నాయకులు, సంఘాలు, ఇంకా అనేక మంది మేధావులు. అయితే ఎన్నికలలో విజయానికి కారణం ఏమైనప్పటికీ ఎన్నికల హామీల లేక మేనిఫెస్టోలో ఇచ్చిన అనేక హామీలలో ఒకప్రధాన హామీ తెలంగాణలోని మండల పరిధిలో ప్రతి మండలానికి తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పిన హామీ. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టో హామీ ప్రకారం తెలంగాణలోని అన్ని మండలాల్లో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ అనేపేరుతో అత్యంత ఆధునిక ప్రమాణాలతో ఇంటర్నేషనల్ స్కూల్స్ స్థాయి ప్రమాణాలతో, విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యారంగంలో అట్టడుగున ఉన్న తెలంగాణ రాష్ట్రానికి విద్యారంగంలో కేవలం ఈ తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ మాత్రమేకాకుండా వాళ్లహామీ ప్రకారం చెప్పిన మూతపడ్డ ఆరువేల స్కూళ్లు, రాష్ట్రంలో ఎక్కడైతే ప్రైమరీ పాఠశాలలు లేవో ఆ గ్రామాలలో కనీస ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఇలా చెప్పుకుంటూపోతే వాళ్ల మేనిఫెస్టోలో చెప్పిన హామీలతోపాటు విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొనిరావాలి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ఇప్పుడే చెప్పడం కష్టం కానీ, వారి ఎన్నికల మేనిఫెస్టోని చదివితే పూర్తిగా కాకున్నా చెప్పుకోదగ్గ అవగాహన, ఆలోచన ఉంది అని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి కనీస సంక్షేమ దృష్టి ఉందని కూడా గ్రహించవచ్చు. అయితే మిగతా విషయాల మాట తర్వాత గాని ముందుగా చర్చించిన తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ గురించి ఇప్పుడే ఎందుకు మాట్లాడాలంటే కాంగ్రెస్‌పార్టీ దీన్ని ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాన అంశంగా అనేక చర్చల్లో వాళ్ల తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ప్రెసిడెంట్, రాష్ట్ర ప్రధాన నాయకులు అంతేకాకుండా వారి అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ కూడా తెలంగాణలో ప్రచారంలో పాల్గొంటున్నప్పుడు పలుమార్లు ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీన్నిబట్టి కాంగ్రెస్ నాయకత్వం ప్రధానంగా చెప్పిన ఆరు గ్యారంటీలతోపాటు మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ కట్ట



డం కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయాన్ని గ్రహించవచ్చు. తెలంగాణ రాష్ట్ర సమితి 2014 ఎన్నికల హామీలలో భాగంగా కేజీ టు పిజి ఉచిత విద్య, ప్రతిమండల పరిధిలో అందిస్తామని చెప్పారు. అయితే ఆ మాదిరిగానే ఈ మండలస్థాయిలో ఇంటర్నేషనల్ స్కూల్స్‌ని ఏర్పాటు చేయడం అందులో భాగంగానే కనిపిస్తుంది. ఏదిఏమైనా ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలనుకునే ఆలోచన మంచిది. అయితే దానిని ఆచరణలో సాధ్యం చేయడానికి ఎటువంటి మార్గదర్శకాలు ఇప్పటికైతే అందుబాటులో లేవు. అయితే నిజంగా ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ఈ పనిని చేయాలనుకుంటే దీని గురించి ఇప్పటి నుంచే పైలెట్ ప్రాజెక్టు కనీసం మొదలుపెట్టాలి. అంటే మొదటిగా ప్రతిజిల్లాలో ఎక్కడెక్కడ ఈ స్కూల్స్‌ని ప్రయోగాత్మకంగా తీసుకొని రావాలనుకుంటున్నారో ఆ మండలాలను యుద్ధప్రాతిపదికన మొదలు చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే నిజానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ హామీని అమలు చేయాలంటే వచ్చే విద్యాసంవత్సరం నుంచి మొదలు పెట్టాల్సివస్తుంది. అనగా జూన్ లేదా జులై నెలలో విద్యాసంవత్సరం మొదలవుతుంది. అందుకుగాను కనీసం ఇప్పటినుంచిమొదలు పెడితే యేయే ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా ఈ పాఠశాలలను మొదలు పెట్టవచ్చు అనేది ప్రభుత్వం వద్ద ఓ ప్రణాళికఉంటుంది. వచ్చే 2024-25 విద్యాసంవత్సరం అంటే జూన్ లేదా జులై అనుకున్న ప్రభుత్వానికి కనీసం ఆరు నెలలు మాత్రమే సమయం ఉంది. ఈసమయంలో ఏయే మండలాలలో ఈ పాఠశాలలను మొదటి విడతగా నిర్మించాలోఅనేది గుర్తించాలి. అంతేకాకుండా పాఠశాల కట్టడానికి ప్రదేశాన్నికూడా నిర్ణయించాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ పాఠశాలను నిర్మిస్తామంటున్నారు. కాబట్టి ఎటువంటి సౌకర్యాలుంటాయి అనేవి ఈ ప్రభుత్వ మార్గదర్శకాలలో విద్యాశాఖ పూర్తిగా పొందుపరచాలి. ఇంకా మండల పరిధిలో కేవలం ఒకటే పాఠశాల కాబట్టి ఈపాఠశాలలో ప్రవేశం పొందాలంటే ఎటువంటి అర్హతలు ఉండాలనేది విద్యార్థి, వారి తల్లిదండ్రులకు తెలియచేయాలి. ప్రధానోపాధ్యాయులను, టీచర్స్ ఇంకా ఇతర సిబ్బందిని కూడా భర్తీ చేయవలసి ఉంటుంది. దీనితోపాటు అనేక పాలనాపరమైన సమస్యలను కూడా అధిగమించాల్సి ఉంటుంది. ఇది ఇప్పటి నుంచి మొదలుపెట్టకపోతే సమస్య ఎక్కడ వస్తుందంటే 2024-25 విద్యాసంవత్సరానికి ఈ పాఠశాలను అందుబాటులోకి తీసుకొనిరాలేరు. దానిని మరింత నిర్లక్ష్యం చేయడం. ఈ ప్రతిష్టాత్మకమైన కాంగ్రెస్‌పార్టీ హామీ కేవలం 2024-25లో ప్రాథమిక పాలనాపరమైన పనులు మొదలు పెడితే అది 2025-26 విద్యాసంవత్సరానికి అక్కడక్కడైనా కొన్ని మండలాలలో విద్యార్థులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్‌పార్టీకి ఈ సమస్య పెద్దగా అనిపించకపోవచ్చు. కానీ ప్రస్తుతానికి తెలంగాణలోఉన్న నిరుద్యోగ సమస్య ప్రత్యేకంగా డిఎస్సీ ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలతోపాటు, కొత్తగా ఈ పాఠశాలల్లో కూడా కొంతమేరకు ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించవచ్చు. అంతేకాకుండా కేజి టు పిజి విద్య అని చెప్పి అమలు చేయలేక పోయినా టిఆర్ఎస్‌పార్టీ, ఇప్పుడే అదే మాదిరిగా తీసుకువచ్చిన మండలానికి ఒక తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అని ప్రకటించిన కాంగ్రెస్ ఈప్రాజెక్టును వెంటనే మొదలు పెడితే కాస్తో కూస్తో కొంత మెరకైనా విద్యారంగం బాగుపడుతుంది. ●

# ప్రపంచంలోనే అతిపెద్ద డైమండ్ ట్రేడ్ ఎక్ఛేంజి ప్రారంభం




## సూరత్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ

**సూరత్, డిసెంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రాల వ్యాపార కాంప్లెక్స్‌ను ప్రధాని నరేంద్రమోడీ ఆదివారంప్రారంభించారు. సూరత్ డైమండ్ ఎక్ఛేంజిగా పేరున్న ఈ కాంప్లెక్స్ ప్రపంచంలోనే అతిపెద్దదయిన అత్యాధునికఅంతర్జాతీయ వజ్రాలు, ఆభరణాల వ్యాపార కేంద్రంగా నిలుస్తోంది. 67 లక్షల చదరపు మీటర్ల వైశాల్యంలో ఈభవనాన్ని నిర్మించారు. సూరత్ నగరానికి సమీపంలోనే ఉన్న ఖాజోడ్‌గ్రామంలో ఈ కాంప్లెక్స్‌ను 35 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో నిర్మించిన ఈభవనం అమెరికా రక్షణరంగ కేంద్రం పెంటగాన్‌కంటే పెద్దది అని అంచనా. డైమండ్ రీసెర్చ్ అండ్ మర్కంటైల్ నగరంలో ఈభవనం ఉంది. ఈ ప్రాంతం అతిపెద్ద వ్యాపార జిల్లాగా కూడా మారుతోంది. ఎందుకంటే ఇక్కడే గుజరాత్ ఇంటర్నేషనల్‌ఫైనాన్స్ టెక్‌సిటీ లేదా గిఫ్ట్‌సిటీని నిర్మించారు. ప్రధానిమోడీకి అత్యంతప్రతిష్టాత్మకంగా మారిన ఈ కేంద్రం నిర్మాణానికి ప్రధాని ఎంతో చొరవచూపించారు. అంతర్జాతీయ డిజైన్ పోటీల్లో మోర్ఫోజెనిసిస్ సంస్థ ఈ డిజైన్‌ను దక్కించుకుంది. పంచతత్వ ఆలోచనల ఆధారంగా ఐదు మూలాలను ఎంపికచేసుకుని ఈ కేంద్రం నిర్మాణంచేసారు. జాతీయ అంతర్జాతీయ వ్యాపారులకోసం సూరత్ డైమండ్ ఎక్ఛేంజిలో 4500 వరకూ కార్యాలయాలు ఉంటాయి. ప్రాజెక్టు సిఇఒ మహేష్ గధావి మాట్లాడుతూ కొత్త భవన కాంప్లెక్స్ వేలాది మందికి ఆశ్రయం కల్పిస్తుందని, ప్రయాణాలుచేసేవారికి, కొన్నిసార్లు రోజువారి ముంబయికి వెళ్లివచ్చేవారికి కూడా అనువుగా ఉంటుందని చెప్పారు. రిక్రియేషనల్ జోన్; 20 లక్షలచదరపు అడుగుల పార్కింగ్‌ప్రాంతంతో ఉంది. సూరత్ వజ్రాల వ్యాపారం భారత్; బ్రిటన్, నెదర్లాండ్స్, పోర్చుగల్ దేశాలతో వాణిజ్యసంబంధాలను కొనసాగిస్తోంది. అరేబియా కోస్తాతీరంలో అతిముఖ్యకేంద్రంగా విరాజిల్లుతోందని మహేష్ చెప్పారు. కంపెనీలచట్టం సెక్షన్ 8 ప్రకారం రిజిష్టరుచేసారు. డైమండ్ ఎక్ఛేంజిని మరింతగా ప్రోత్సహించేందుకు వీలుగా ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది.



## అయోధ్యలో ప్రతిష్ట వేళ రద్దీ నివారణపై ట్రస్టు ఫోకస్!

**లక్నో, డిసెంబర్ 17:** రామమందిర ప్రతిష్ట నేపథ్యంలో అయోధ్యలో ఏర్పాట్లు శరవేగంగా జరుగు తున్నాయి. 2024 జనవరి 22న జరగనున్న ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వెయ్యికి పైగా రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు రైల్వేశాఖ వర్గాలు ప్రకటించాయి. మరోవైపు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలిరావద్దని రామ మందిర ట్రస్ట్ కార్యదర్శి చంపత్‌రాయ్ విజ్ఞప్తి చేశారు. జనవరి 22న అయోధ్యకు వచ్చే బదులు భక్తులు తమ సమీపంలోని మందిరాల్లోనే ప్రత్యేక పూజలు చేయాలని రాయ్ సూచించారు. నగరంలో రద్దీని నివారంచడం కోసమే తాము ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు. మరోవైపు వచ్చే భక్తుల కోసం సాధారణ భోజనం, నిద్రించడానికి స్థలం, విడిది కేంద్రాల వంటి కనీస వసతులను అందుబాటులో ఉంచేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మందిర నిర్మాణం పూర్తికావడానికి మరో రెండేళ్లు పట్టవచ్చని వివరించారు. పవిత్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అయోధ్య ప్రధాన పర్యాటక కేంద్రంగా మారుతోంది.

## లిబియాలో పడవ మునిగి 60 మందికి పైగా మృతి!



**ట్రిపోలి, డిసెంబర్ 17:** డజన్ల కొద్దీ వలసదారులతో ఐరోపాకు బయలుదేరిన ఓ పడవ లిబియా తీరం వద్ద సముద్రంలో బోల్తా పడింది. ఈ ఘటనలో దాదాపు 60 మందికిపైగా మరణించినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ వెల్లడించింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. లిబియా పశ్చిమ తీరంలోని జవారా పట్నం తీరంలో వచ్చిన బలమైన అలల తాకిడికి పడవ కొట్టుకుపోయినట్లు ఈ ప్రమాదం నుంచి బయటపడిన వారు తెలిపారు. తాజా ఘటన జరిగిన మధ్యధరా సముద్రంలోని ఈ మార్గంలో గతంలో కూడా పలు ప్రమాదాలు సంభవించాయి. మెరుగైన జీవితాన్ని ఆశిస్తూ చాలా మంది ఆఫ్రికా దేశాల నుంచి ఐరోపా దేశాలకు వలస వెళుతుంటారు. అలాంటి వారంతా ఈ మార్గాన్నే ఆశ్రయిస్తున్నారు. యుద్ధాలు, పేదరికం నేపథ్యంలో పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాల నుంచి యేటా వేలాది మంది ఐరోపాకు వలసపోతున్నారు. వారికి లిబియా ప్రధాన రవాణా కేంద్రంగా మారింది. దశాబ్దాల పాటు పాలించిన నియంత గడాఫీ మరణం తర్వాత ఈ దేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇక్కడి భూభాగంపై ఎవరికీ సరైన నియంత్రణ లేకపోవటంతో ఐరోపాకు చేరుకోవాలనుకుంటున్న వారంతా ఈ దేశ తీరం నుంచే బయల్దేరుతున్నారు. ఐఒఎం అధికార ప్రతినిధి చెప్పిన వివరాల ప్రకారం ఈ యేడాదిలోనే ఇప్పటి వరకు దాదాపు 2,250 మంది మరణించినట్లు తెలుస్తోంది.

మరోవైపు మానవ అక్రమ రవాణాదారులకు లిబియాలోని కల్లోల పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఆరు దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న లిబియాలోకి ఆఫ్రియా దేశాల నుంచి వలసదారులు పోటెత్తుతున్నారు. వీరందరినీ ప్రమాదకరమైన పడవల్లో కుక్కి తీరం దాటిస్తుంటారు. ఎవరైనా పట్టుబడి తిరిగి లిబియాకు వస్తే వారిని ప్రభుత్వ నిరాశ్రయ కేంద్రాల్లో ఉంచుతున్నారు. వీరిని నిర్బంధ శ్రామికులుగా మారుస్తున్నారు. అలాగే వీరిపై అత్యాచారం వంటి ఘోరాలు జరుగుతున్నాయి. పైగా దేశాన్ని విడిచి వెళ్లేటప్పుడు వారి వద్ద ఉన్న డబ్బు లాక్కుంటున్నట్లు ఐక్యరాజ్యసమితి నియమించిన అధికారుల బృందం గుర్తించింది.

## లోక్‌సభ సంఘటన మూలాలను రాబట్టాల్సిందే



### భద్రతా వైఫల్యం సంఘటనపై స్పందించిన ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై ప్రధానిమోడీ స్పందించారు. ఈ సంఘటన అత్యంత తీవ్రమైనదని, లోతుల్లోకి వెళ్లి విచారణ చేయాల్సిన అవసరం ఉందని, ఎవరి ప్రమేయం ఉందన్నది బయటికి రావాలని ఈ సంఘటనపై చర్చఅనవసరమని పేర్కొన్నారు. భద్రతా వైఫల్యం సంఘటనలో పోలీసులు ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు విచారణచేస్తున్నాయని, లోక్‌సభ స్పీకర్ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారని, తెరవెనుక ఏ శక్తులు ఉన్నాయన్నది బయటికి రావాలని, వారి లక్ష్యాలు ఏమిటన్నది కూడా తెలియాలని మోడీ పేర్కొన్నారు. ఈ సంఘటనపై చర్చలు కొనసాగించడం అనవసరమని సమగ్ర విచారణ అవసరమని అన్నారు. బుధవారం లోక్‌సభ సందర్శకుల గ్యాలరీనుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూసుకురావడం వెనువెంటనే గ్యాస్ గొట్టాలను విడుదలచేసి పసుపురంగు గ్యాస్‌ను విడుదలచేసిన సంఘటన తీవ్ర భయభ్రాంతులకు గురిచేసింది. వెనువెంటనే ఎంపిలు ఆగంతకుడిని పట్టుకుని భద్రతా సిబ్బందికిఅప్పగించారు. అలాగే పార్లమెంటు బయట మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు గురుగ్రామ్‌లో ఒకరిని, హర్యానాలో ఒకరిని అరెస్టులుచేసిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై విపక్షాలు పట్టుబట్టాయి. అయితే పట్టుబడిన ఆగంతకులు మాత్రంమణిపూర్‌లో హింస,నిరుద్యోగం, రైతుల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారని దర్యాప్తు అధికారులు చెపుతున్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలనిరోధక చట్టం, ఉగ్రవాద వ్యతిరేక చట్టం, ఐపిసిలోని వివిధ సెక్షన్లకింద వారిపై కేసులు నమోదుచేసిన సంగతి తెలిసిందే. ప్రధానమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు ఈ సంఘటనపై నోరువిప్పాలని పట్టుబట్టిన విపక్షాలకు ప్రధానిమోడీ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. చర్చ అనవసరమని, సంఘటనకు తెరవెనుక మూలాలు రాబట్టాలని అందరూ సహకరించాలనికోరారు.

### పార్లమెంట్‌లో చొరబాటు ఘటన..

## కాల్చేసిన ఫోన్లను గుర్తించిన పోలీసులు



**న్యూఢిల్లీ / జైపూర్, డిసెంబరు 17:** పార్లమెంట్‌లో అలజడి సృష్టించిన ఘటనలో ఆరుగురిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్న లలిత్‌ఝా, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ధ్వంసంచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆదివారం ఉదయం కాలిపోయిన ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనానంతరం లలిత్ ఢిల్లీ నుంచి రాజస్థాన్‌కు పారిపోయి ఆ తర్వాత పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం విదితమే.

పార్లమెంట్‌లో అలజడి తర్వాత లలిత్ ఝా రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లా త్రిశాంగ్య అనే గ్రామానికి వెళ్లాడు. అక్కడే ఓ చిన్న హోటల్‌లో బస చేసిన తన స్నేహితుడు మహేశ్ కుమావత్‌ను కలిశాడు. తర్వాత ఇద్దరుకలిసి పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘనలకు పాల్పడిన నలుగురి ఫోన్లతో పాటు మరికొన్ని ఆధారాలను కాల్చేశారు. ఘటనకు ముందు నలుగురినుంచి ఫోన్లు తీసుకున్నట్లు పోలీసుల విచారణలో లలిత్‌తెలిపాడు. మహేశ్ కుమావత్ బస చేసిన హోటల్‌కు దగ్గర్లో కాలిపోయిన ఫోన్లను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

గత బుధవారం మనోరంజన్, సాగర్‌శర్మ అనే ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీ నుంచి లోక్‌సభ చాంబర్‌లోకి దూకగా.. నీలమ్, అమోల్ షిందే అనే మరో ఇద్దరు పార్లమెంట్ భవనం వెలుపల గందరగోళం సృష్టించారు. ఈ ఘటన మొత్తాన్ని లలిత్ వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో వాటిని వైరల్ చేయాలని పశ్చిమబెంగాల్‌కు చెందిన తన మిత్రుడు సౌరవ్ చక్రవర్తికి పొంపాడు. అనంతరం రాజస్థాన్ వెళ్లి ఆధారాలను ధ్వంసం చేసి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

### సార్వత్రిక ఎన్నికల కార్యాచరణకోసం


## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** సార్వత్రిక ఎన్నికలకు వ్యూహరచన, కార్యాచరణనురూపొందించేందుకు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఈనెల 21వ తేదీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నది. బిజెపిని గద్దెదించేవిధంగా క్షేత్రస్థాయినుంచి ప్రచారానికి కార్యాచరణను రూపొందించేందుకు వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చలు జరపుతారు. ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో జరిగే ఈసమావేశానికిముందు 19వ తేదీ ఇండియా కూటమి పార్టీల సమావేశం కూడా ఢిల్లీలోనే జరుగుతుంది. ఈసమావేశం కేవలం సీట్ల పంపకాలు, ప్రచారంపైనే ఉంటుంది. అలాగే రెండో విడత భారత్‌జోడో యాత్రను 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందే నిర్వహిస్తారని కూడా వినవస్తోంది. నిరుద్యోగం పెరుగుదల, ధరల పెరుగుదలపైనే ఎక్కువగా కాంగ్రెస్ యాత్ర కొనసాగుతుంది. తూర్పునుంచి పశ్చిమ రాష్ట్రాలమీదుగా జరిగే యాత్ర హైబ్రిడ్ మోడ్‌లో ఉంటుంది. యాత్రకు సంబంధించి ఈ సమావేశంలో కూడా తుదినిర్ణయం తీసుకుంటారు. ఈ సమావేశానికిముందుగానే ఇండియా కూటమి పార్టీలు 19వ తేదీ మధ్యాహ్నంమూడు గంటలకు సమావేశం అవుతాయి. కీలక అజెండా ఈ సమావేశంలో కేవలం పార్టీలమధ్య సీట్ల పంపకం మాత్రమేనని తెలుస్తోంది. అంతేకాకుండా పార్టీలన్నీ ఉమ్మడిగానే ప్రచార ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించాయి.

## పూజారిని చంపి కళ్లు పెకలించిన దుండగులు

**గోపాల్‌గంజ్, డిసెంబరు 17:** బీహార్‌లోని గోపాల్ గంజ్ జిల్లాలో ఒక పూజారిని కాల్చి చంపడంతో పాటు ఆతని కళ్లనుసైతం పెకలించిన సంఘటన గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసింది. ముందురోజు రాత్రి సమీపంలోని ముళ్లపొదలనుంచి ఆతని మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆతని ప్రైవేటు భాగాలపైనా తీవ్ర స్థాయి గాయాలయినట్లు తెలిపారు. 32 ఏళ్ల మనోజ్‌కుమార్ పూజారిగా కొనసాగుతున్నాడు. సోమవారం రాత్రినుంచి కనిపించడంలేదని కుటుంబసభ్యులు తెలిపారు. పూజారి శరీరం బయట పడగానే గ్రామంలో ఘర్షణలు లేచాయి. పోలీసులు నిర్లక్ష్యం వల్లనే ఈసంఘటన జరిగిందని స్థానికులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు.

## కేరళలో కొవిడ్ కొత్త వేరియంట్ ఉధృతి



### దక్షిణాది రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆందోళన

**తిరువనంతపురం, డిసెంబరు 17:** కరోనా మహమ్మారి దాదాపుగా అంతరించిపోయిందనుకుంటున్న తరుణంలో ఇపుడిపుడే కొత్తకొత్త వేరియంట్లు పుట్టుకువస్తున్నాయి. దేశంలో మరోసారి కొవిడ్‌కేసుల్లో పెరుగుదల కనిపిస్తోంది. కేరళలో కొత్త వేరియంట్‌కూడా నమోదయింది. కేరళలో వెలుగుచూసిన ఈ జెఎన్‌వన్ సబ్ వేరియంట్ తొలిసారి అమెరికాలో గుర్తించగాప్రస్తుతం చైనాలో భారీగా కరోనా కేసులు నమోదుకావడానికి కారణం అయింది. అయితే మనదేశంలో మాత్రం తొలిసారి ఈ జెన్‌వన్ వేరియంట్‌ను గుర్తించారు. జెన్‌వన్ సబ్ వేరియంట్‌ను బిఎ2.86 వేరియంట్‌గా కూడా పిలుస్తారు. ఈ జెఎన్‌వన్ సబ్ వేరియంట్ మొదటిసారిగా సెప్టెంబరులో అమెరికాలో గుర్తించారు. ప్రస్తుతం ఈ కొత్త వేరియంట్ కేరళలో వెలుగులోకి రావడంతో దక్షిణాదిరాష్ట్రాల్లో తీవ్ర ఆందోళనగా ఉంది. కొవిడ్‌సబ్ వేరియంట్ జెఎన్‌వన్‌ను ఈనెల 8వ తేదీ కేరళలో గుర్తించారు. 79 ఏళ్ల మహిళలో లక్షణాలు కనిపించడంతో ఆమె శాంపిల్లుతీసి ల్యాబ్‌కు పంపించి పరీక్షించగా కొత్తవేరియంట్ బయటపడింది. ఈవేరియంట్ వేగంగా వ్యాప్తిచెందడంతో పాటు మనుషుల రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావంచూపిస్తున్నదని వైద్యులు తెలిపారు. గతంలో సింగపూర్‌లో కూడా జెఎన్‌వన్ వేరియంట్ కేసును గుర్తించారు. తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లాకు చెందిన ఒక వ్యక్తిలో కూడా ఈవేరియంట్ బయటపడింది. తర్వాత దేశంలో ఎక్కడా వెలుగులోకి రాలేదు. తాజాగా కేరళలో వెలుగుచూడటంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ వెంటనే అప్రమత్తం అయింది. కొవిడ్ వేరియంట్ బిఎ.2.86కు ఉపవేరియంట్‌గా జెఎన్‌వన్‌ను చెపుతున్నారు. ఇప్పటివరకూ ఆసుపత్రిలో చేరడంకానీ, తీవ్రమైన అనారోగ్యానికి గురికావడం కానీ కేసులురాలేదని ఇన్సాకాగ్‌ఛీఫ్ ఎన్‌కె అరోరా తెలిపారు. ఇదిలా ఉంటే ఏడునెలల తర్వాత భారత్‌లో కొవిడ్‌కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు దేశాల్లో ఈ జెఎన్‌వన్ కూడా విస్తృతం అవుతోంది.



## యుద్ధంతోనే బందీల విడుదల సాధ్యం: నెతన్యాహు

**జెరూసలెం, డిసెంబర్ 17:** హమాస్‌తో యుద్ధ విరమణ గురించి ఇజ్రాయెల్ ఏ మాత్రం ఆలోచించడం లేదు. సంపూర్ణ విజయం సాధించే వరకు యుద్ధాన్ని కొనసాగిస్తామని ఆ దేశ ప్రధాని నెతన్యాహు తెగేసి చెప్పారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బందీలను సురక్షితంగా ఇళ్లకు చేర్చేందుకు తీసుకొంటున్న దౌత్య సైనిక చర్యల తీవ్రతను ఇజ్రాయెల్ ఏ మాత్రం తగ్గించబోదన్నారు. విజయం సాధించడానికి సైనిక పరమైన ఒత్తిడి చాలా కీలకమని వ్యాఖ్యానించారు. తమ వ్యూహంతో 100 మంది బందీలను సురక్షితంగా వారి వారి నివాసాలకు చేరుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఇప్పటికే బందీల విడుదలపై చర్చలకు పిలుపులు వచ్చాయని నెతన్యాహు తెలిపారు. ఈ చర్చల్లో సైనిక చర్య ఒత్తిడే కీలక పాత్ర పోషిస్తుంది. అదే లేకపోతే చర్చలపై మా పట్టు ఉండదు అని పేర్కొన్నారు. గాజాలో హమాస్‌కు చెందిన 200 స్థావరాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ ప్రకటించింది. ఈ క్రమంలో తమ పారాట్రూప్ దళాలు గాజాలోని షిజైయ పట్టణంలో హమాస్ వినియోగిస్తున్న పలు అపార్ట్‌మెంట్లపై దాడులు నిర్వహించినట్లు వెల్లడించింది.

ఈ సందర్భంగా పలు ఆయుధాలు, సైనిక పరికరాలను స్వాధీనం చేసుకొన్నారు. దక్షిణ గాజాలో హమాస్ కీలకమైన ఆయుధ డంప్‌గా వాడుతున్న ఇంటిపై ఇజ్రాయెల్ వైమానిక దాడి నిర్వహించింది. ఇజ్రాయెల్‌కు చెందిన 646 బ్రిగేడ్ యూఎన్‌రా సంస్థ నిర్వహిస్తున్న పాఠశాలలో ఓ ఆయుధ తయారీ పరికరాలను గుర్తించింది. వీటిని రాకెట్ల తయారీకి వాడుతున్నట్లు గుర్తించారు. ఇదే పాఠశాలలో ఓసొరంగ ద్వారంకూడా ఉండటం గమనార్హం.

## పార్టీ ఓటమిని ఊహించలేదు



### కాంగ్రెస్ నేత చిదంబరం


**కోల్‌కతా, డిసెంబర్ 17:** చత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని ఊహించలేదని ఆ పార్టీ సీనియర్ నేత పి.చిదంబరం పేర్కొన్నారు. అంతేకాకుండా ఇది పార్టీకి ఆందోళనకర అంశమన్నారు. ప్రతి ఎన్నికకు తుది సమరంవలె భావిస్తూ బిజెపి పోరాడుతోందని, ఈ విషయాన్ని విపక్షాలు గ్రహించాలని సూచించారు. ఒక ఇంటర్వ్యూలో చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విజయం సాధించడంబిజెపిలో ఉత్సాహం నింపింది. చత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పరాజయం మాత్రం ఊహించలేదు. ఇది పార్టీకి ఆందోళన కలిగించే అంశం. ఈ బలహీనతను అగ్రనాయకత్వం పరిష్క రిస్తుందని విశ్వసిస్తున్నాను అని చిదంబరం పేర్కొ న్నారు. ఈ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ లోనూ పార్టీ ఓటు బ్యాంకు మాత్రం చెక్కుచెదరలేద న్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి ఇది 45 శాతానికి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఎదు ర్కొనే వ్యూహ రచనకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా డిసెంబర్ 21న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానున్నట్లు ఆపార్టీ వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరగనుంది. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ప్రతికూల ఫలితాలతో పాటు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు సీట్ల పంపకమే ప్రధాన అజెండాగా విపక్షాల కూటమి ఇండియా నాలుగోసారి సమావేశం కానుంది. డిసెంబర్ 19వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది.

## వచ్చే మేనెల నుంచే అయోధ్యలో కొత్త మసీదు నిర్మాణం

**లక్నో, డిసెంబరు 17:** అయోధ్యలో నిర్మించ తలపెట్టిన కొత్త మసీదు వచ్చే ఏడాది మేనెల నుంచి నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభిస్తుందని తెలుస్తోంది. అయోధ్యలోని రామమందిర ట్రస్టు మసీదు స్థానంలో కొత్త మందిరం నిర్మాణం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇండో ఇస్లామిక్ కల్చురల్ ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో కొతనత మసీదును అయోధ్యలోని ధన్నిపూర్‌లో నిర్మించనున్నారు. అంతేకాకుండా విభిన్న రాష్ట్రాలు, దేశాల్లో ఇన్‌ఛార్జిలను నియమించి ఫిబ్రవరినుంచి నిధుల సమీకరణకు ఉపక్రమించనున్నారు. శతాబ్దకాలం క్రితంనాటి మసీదు స్థానంలోనే సుప్రీంకోర్టు తీర్పుతో అక్కడ రామమందిరం నిర్మాణం జరుగుతోంది. అంతేకాకుండా అయోధ్యలోనే మరొక ప్రాంతంలో ప్రత్యామ్నా యంగా మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించా లని కూడా ఆదేశించింది. ఇండో ఇస్లామిక్ ఫౌండేషన్ చీఫ్‌ట్రస్టీ జుఫార్ ఫరూఖీ మాట్లాడుతూ మసీదు తుదివిడత డిజైన్ ఫిబ్రవరి మధ్యస్తం నాటికిసిద్ధం అవుతుందని, పాలనాపరమైన ఆమో దానికి పంపిస్తామని, ఫిబ్రవరిలోనే సైట్ ఆఫీసును కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేస్తామని చెప్పారు. అన్నీ పూర్తిచేసి వచ్చే మేనెలనుంచి మసీదునిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహ్మద్ బిన్ అబ్దుల్లా అయోధ్య మసీదు నిర్మాణంలో జాప్యానికి కారణం డిజైన్‌లో పలు మార్పులు సవరణలు తీసుకురావడమేనని చెప్పారు. ముందుగా అనుకున్నట్లు 15 వేల చదరపు అడుగులు కాకుండా 40 వేల చదరపు అడుగుల్లో ఈ మసీదును నిర్మించాలని నిర్ణయించామన్నారు.

ఐఐసిఎఫ్ అంతకుముందు డిజైన్‌కాకుండా మరింత గొప్ప డిజైన్‌ను ప్రతిపాదించిందని చెప్పారు. అవసరమైతే క్రౌడ్ ఫండింగ్‌కు కూడా వెళవచ్చని ఫరూఖీ చెప్పారు. ఇప్పటికే మసీదుకు సంబంధించిన మాప్ మొత్తం భవనాలు, మసీదుతో కూడిన మ్యాప్‌లను అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీకి 2021లోనే పంపించామని, ఈ ఏడాది మార్చిలో ఆమోదం తెలిపిందన్నారు.

## ప్రచారంలో వివేక్ దూకుడు



### ఆరు రోజుల్లో 42 ఈవెంట్లు

**వాషింగ్టన్, డిసెంబర్ 17:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి ప్రచారంలో దూసుకెళుతున్నారు. ఆరు రోజుల్లో ఏకంగా 42 ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు యూఎస్ఎ టుడే సంస్థ వెల్లడించింది. వచ్చే వారం కూడా 38 ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఆయన మిగిలిన వారి కంటే చాలా ముందున్నట్లు పేర్కొంది. ప్రచారంలో అంత ఉత్సాహంగా ఎలా పాల్గొంటున్నారన్న ప్రశ్నకు స్పందించిన వివేక్ తన సభలకు వస్తున్న ప్రజల నుంచే ప్రేరణ పొందుతున్నట్లు తెలిపారు. నా ప్రచార కార్యక్రమాలకు హాజరవుతున్న ప్రజలను చూస్తుంటే ఎంతో శక్తి లభిస్తోంది. దేశం పట్ల వారికున్న శ్రద్ధే నన్ను ప్రోత్సహిస్తోంది. సామాజిక మాధ్యమాలు, టెలివిజన్ ప్రసారాలతో కూడా ఈ స్థాయి ప్రచారం అసాధ్యం. విరాళాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించటం కంటే పిజ్జా అవుట్‌లెట్లలో ప్రజలతో సంభాషించడం మేలని భావిస్తున్నా. మనం ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలతో మమేకం కావడానికి ఇదే సరైన మార్గం. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నా ఎన్నికపై పూర్తి విశ్వాసం ఉంది అని వివేక్ తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థిత్వం కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అయిదుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వారిలో భారతీయ అమెరికన్లు వివేక్ రామస్వామి, నిక్కీహేలీతోపాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డీశాంటిస్, న్యూజెర్సీ మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ కూడా పోటీలో ఉన్నారు.

# పాలనపై ప్రశ్నిస్తే జైలుకే

## - చెయ్యని రుణానికి వడ్డీ కట్టాలా - ప్రశ్నించిన పురందరేశ్వరి



ప్రభాతవార్త పాలకొల్లు : రాష్ట్ర ప్రభుత్వ పాలన అధ్వానంగా ఉందని అన్ని రంగాల్లోనూ ప్రభుత్వం పూర్తిగా ఫలమైందని సమస్యలను అవినీతిని ప్రశ్నిస్తే ఎవరినైనా సరే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించి వారిని జైలు కు పంపుతున్నారని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి అన్నారు. పాలకొల్లులో ఆదివారం ఆమె బిజెపి నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ టిట్కో ఇళ్ల లబ్ధిదారులు పరిస్థితి అత్యంత ఘోరంగా ఉందన్నారు. వసతులు లేకపోగా వడ్డీ సమస్య వారు నెత్తిన వృద్ధాన్ని గతంలో నిర్మించిన ఇళ్లకు జగన్ ప్రభుత్వం పాలకొల్లు గృహాలపై 160 కోట్లు రుణాలు చేశారని ఆ వడ్డీకి సంబంధించి లబ్ధిదారులకు నోటీసులు రావడం విచిత్రంగా ఉందన్నారు. వారికి మంచినీళ్లు చుక్క చుక్క అందుతున్నాయని డ్రైనేజీ సమస్య కరెంటు సమస్య పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉన్నాయన్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన నిధులు ఏమయ్యా అని ప్రశ్నించారు. ఆడుదాం ఆంధ్ర పేరు ప్రజలకు వర్తించేలా ఉందని జగన్ ప్రభుత్వం ప్రజలతో ఆడుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజధాని నిర్మాణానికి రింగ్ రోడ్డు నిర్మాణానికి నిధులు ఇచ్చిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. రైతులను ఆదుకోవడంలో వరి కొనడంలో మద్యపానం నిషేధించడంలో కనీసం నియంత్రించడంలో జగన్ పాలన విఫలం అయిందన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## 40 మంది హాస్టల్ విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత



భీమవరం డిసెంబర్ 17 ప్రభాతవార్త : కార్య దీక్షపరులు ఉపాధ్యాయులు యుటిఎఫ్ నాయకులు ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ సంతాపం, పదో తరగతి విద్యార్థులకు ఆయన పేరిట అట్టలు, జమిట్రీ బాక్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని గునుపూడి లోని వెనుకబడిన తరగతులు బాలికల హాస్టల్లో శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహించారు. విశ్రాంతి ప్రధనోపద్యాయులు కలిగొట్ల గోపాల శర్మ మాట్లాడుతూ షేక్ సాబ్జి సౌమ్యులని కులమతాలకు అతీతంగా వ్యవహరించే వారని ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం సాగించి పరిష్కార మార్గం చూపే వారని, అటువంటి సబ్జి మరణం ప్రజలు జీర్ణయించుకోలేకపోతున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఎమ్మెల్సీ సాబ్జీ నాకు స్నేహితులని, ఆయనతో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్ననని, అందరినీ కలుపుకు పోయే వారని, విద్యార్థుల ప్రగతికి విశేష కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ బాలికల బిసి హాస్టల్లోని విద్యార్థులకు 40 మంది విద్యా సామాగ్రి నీ అందించారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులతో కళకళలాడిన శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధి



నిడదవోలు డిసెంబర్ 17 (ప్రభాతవార్త) : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం భక్తులతో కళకళలాడింది. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఆదాయం వివరములు. దర్శనం : 19,300/-. అన్నదానం: 3,251/- ప్రసాదం వలన: 20,700/ - ఇతరటికెట్స్:83,356/- మొత్తము. : 1,26,607/- ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణ అధికారి బల్ల నీలకంఠం తెలిపారు భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా చైర్మన్ & ఫౌండర్, ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవిశంకర్ ధర్మకర్తల మండలి సభ్యులు అయినీడి వెంకట కృష్ణ, రేలంగి మారుతి శివ భాస్కర్ రావు, ఎస్.వి కె. ఎ.శర్మ ప్రధాన అర్చకులు పర్యవేక్షించారు.

## ఉద్యమ, కార్మిక నాయకుడికి కడసారి కన్నీటి వీడ్కోలు...

### -ఎమ్మెల్సీ సాబ్జీ భౌతికకాయానికి నివాళులర్పించిన కలెక్టర్, ఎస్పీ, జేసీ, ఎమ్మెల్యేలు
### -అధికారిక లాంచనాలతో ఏలూరులో ఘనంగా అంత్యక్రియలు







ప్రభాతవార్త-ఏలూరు : ఉపాధ్యాయ పెన్షనర్ల పక్షాన పోరాడే ఆ గొంతు మూగబోయింది. ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ఆరంభించి అందరి మన్నలను పొందుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘంలో రాష్ట్ర అధ్యక్షుడుగా ఎదిగి ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీగా గెలుపొందిన షేక్ సాబ్జి అకాల మరణం అనేకమంది ఉపాధ్యాయులను శోకసంద్రంలో ముంచెత్తింది. సాబ్జి ఇక తిరిగి రారనే వార్త జీర్ణించుకోలేని ఉపాధ్యాయ సంఘాల నేతలు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కార్మిక సంఘాలు, ఆయన అభిమానులు వందలాదిగా తరలివచ్చి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించి కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ నెల 15వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా చెరుకువాడ గ్రామంలోని రాష్ట్ర రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సాబ్జి దుర్మరణం పాలయ్యారు. ఈ నేపథ్యంలో సాబ్జి మృతదేహాన్ని ఏలూరు తీసుకువచ్చి ఆశ్రమం ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరచగా అమెరికా నుండి ఆయన కుమార్తె ఏలూరు చేరుకోవడంతో ఆదివారం సాబ్జి అంతిమయాత్ర ఘనంగా నిర్వహించారు. ముందుగా సాబ్జి భౌతికకాయాన్ని ప్రముఖులు, అభిమానుల సందర్శనార్థం ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఉంచారు. దీంతో మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి, ఆర్డీవో ఖాజావలితో పాటు అనేకమంది జిల్లా అధికారులు, ఏలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బడేటి చంటి, జనసేన అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు, వైకాపా, కాంగ్రెస్, టిడిపి, జనసేన, సిపిఐ, సిపిఎం పార్టీలతో పాటు వందలాదిగా కార్మిక, కర్షకులు, ఉపాధ్యాయులు హాజరై సాబ్జి భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం సాయంత్రం సాబ్జి భౌతిక కాయాన్ని ర్యాలీగా తీసుకొని ఇండోర్ స్టేడియం నుండి బయలుదేరి సత్రంపాడు, శాంతినగర్, ఫైర్ స్టేషన్ సెంటర్, వసంత మహల్,





వంకాయ గూడెం మీదుగా సెంటర్కు చేరుకొని అక్కడ ఉన్న మదీనా మజీద్ వద్ద గల స్మశానవాటికలో సాబ్జి దహన సంస్కారాలను అధికారిక లాంచనాలతో పూర్తి చేశారు. ముందుగా పోలీసులు మూడు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపి అధికారిక లాంచనాలను పూర్తి చేయగా అనంతరం గౌరవ మర్యాదలతో సాబ్జి దహన సంస్కారాలను కుటుంబ సభ్యులు వారి ఆచారం ప్రకారం పూర్తి చేశారు.

## ఆలయ శిఖర ప్రతిష్టాపన



నరసాపురం రూరల్... ప్రభాతవార్త :శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా లక్ష్మణేశ్వరం గ్రామంలో ఉన్న శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి ఆలయం వద్ద చాగంటి మురలీకృష్ణ (చిన్న) దంపతులు మరియు ఆయన సోదరులు చాగంటి పార్ధసారధి దంపతులచే నూతనంగా నిర్మించిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ శిఖర ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులు మరియు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేదమంత్రాలు తో పండితులు పూజలు నిర్వహించారు.



## వైయస్ పాలెంలో దేశం ప్రచారం

ప్రభాతవార్త నరసాపురం రూరల్ : నరసాపురం నియోజకవర్గం నర్సాపురం మండలం యర్రంశెట్టి వారి పాలెం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు క్లస్టర్స్ ఆకన సుబ్రమణ్యం శంకరపు వెంకటేశ్వర్లు యూనిట్ ఇంచార్జ్ గుబ్బల లక్ష్మణరావు బూత్ కన్వీనర్ చెల్లబోయిన రమేష్ యర్రంశెట్టి వేణుగోపాల్ కడలి చంద్రశేఖర్ జక్కం కాశి యర్రంశెట్టి వారి పాలెం గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## టిడిపి జనసేన అధికారంలోకి రావాలని ప్రజల ఆకాంక్ష





పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల ప్రభాతవార్త పాలకొల్లు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు టిడిపి,జనసేన కూటమి అధికారంలోకి ఎప్పుడు వస్తుందా అని ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గంలో టిడిపి జనసేన కూటమి భవిష్యత్ కార్యక్రమం వంద శాతం పూర్తిచేసిన బూత్ కమిటీ కన్వీనర్లను ఆయన అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన ఎప్పుడు పోతుందా మా కష్టాలు ఎప్పుడు తీరుతాయని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి వెళుతుంటే ప్రజలు మహిళలు పేదల నుంచి స్పందన కనిపిస్తుంది అన్నారు. టిడిపి జనసేన కూటమి అధికారంలోకి వస్తే భవిష్యత్తు గ్యారంటీ గా ఒక ఇంట్లో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఏడాదికి రూ 18వేలు చొప్పున, చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ఏడాదికి రూ 15వేలు, నిరుద్యోగులకు ఉద్యోగవకాశం, వచ్చేవరకు నెలకు రూ 3వేలు, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి అమలు జరుగుతాయని ఇలా ఐదేళ్లపాటు ఎంత లబ్ధి చేకూరుతుందోనని ఎదురు చూస్తున్నారన్నారు. నియోజకవర్గం మొత్తం మీద 69 వేల ఇళ్ళు ఉండగా ఇప్పటివరకు ,50,196 ఇళ్లకు బాండ్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 189 బూత్ లకుగాను 54 బూత్ ల్లో నూటికి నూరు శాతం పూర్తయిందన్నారు. బూత్ కన్వీనర్లతోపాటు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే రామానాయుడు కృతజ్ఞతలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆరిమిల్లి శ్రీనివాస్,చిట్టూరి సీత రామాంజనేయులు, మల్లంపల్లి పకీర్ బాబు,పాలపర్తి మాధవరావు, అశోక్ ధర్మవరపు, చింత సత్తిబాబు, శ్రీనివాస్ నారిన, రామకృష్ణ గుంటూరు, వివి సత్యనారాయణమూర్తి, తానంకి వెంకట కృష్ణారావు, మోక్ష గణపతి, చల్లా నరేంద్ర,లను ఎమ్మెల్యే రామానాయుడు శాలువా కప్పి సత్కరించి అభినందించారు

## ఘనంగా సుబ్బారాయుడి కళ్యాణం



అత్తిలి – డిసెంబర్ 17( ప్రభాత వార్త ): అత్తిలి గ్రామ ఇలవేల్పు వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది , ఆలయ అర్చకులు ఐలూరి శ్రీరామం , కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో కళ్యాణం మేళ తాళాల నడుమ జరిపారు . స్వామి వారి కల్యాణ తలంబ్రాలకోసం మహిళలు పెద్ద ఎత్తున పోటీపడి పోటీపడ్డారు. స్వామి వారి తలంబ్రాలను స్వీకరించిన వారికీ సంతానం లేకపోతె సంతానం కల్గుతుందని , వివాహం కానివారికి వివాహం కల్గుతుందని భక్తులు నమ్మిక .కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు అధికంగా భక్తులు తరలి వచ్చారు. కల్యాణ మండపాన్నిశోభాయామానంగా అలంకరించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు కూడా కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.





## అంగన్వాడీ ఉద్యమాన్ని అణచివేయటం తగదు

అత్తిలి – డిసెంబర్ 17( ప్రభాత వార్త ):రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ చేస్తున్న దీక్ష లను ఉక్కుపాదంతో అణగ ద్రొక్కే విధంగా చేస్తున్నజగన్మోహన్ రెడ్డి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అంగన్వాడీ కార్యకర్తలను అన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు సంక్షేమ కార్యక్రమాలు చేయట్లేదని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం లో చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు 4532 జీతాన్ని 10,531 కు పెంచారని ,పెద్ద ఎత్తున 18000 పైగా అంగన్వాడీ సెంటర్లను కూడా నిర్మించిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కు దక్కుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని వచ్చిన వెంటనే అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేయండి : ఈఆర్వోలకు కలెక్టర్ వెంకటేష్ ఆదేశం

ప్రభాతవార్త-ఏలూరు : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై చేపట్టిన చర్యల గురించి సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వే.ప్రసన్న వెంకటేష్ ఈఆర్వోలను ఆదేశించారు. విజయవాడలో ఈ నెల 22 ,23 తేదీల్లో జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులు మరియు జిల్లా ఎస్పీలతో ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల నిర్వహణ అంశాలపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల నిర్వహణ కోసం ఏలూరు జిల్లా వివరాలను క్రోడీకరించి విజయవాడలో జరిగే సమీక్ష సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కోసం ముందస్తుగా ఆదివారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఇఆర్వోలు, ఏఇఆర్వోలు, తహాసీల్దార్ల లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. జిల్లాలో అక్టోబరు 28 నుంచి డిశంబరు 9వ తేదీ వరకు ఫారం-6,7,8 ద్వారా లక్షా 26 వేల 681 ధరఖాస్తులు రాగా ఇంతవరకు 99 వేల 826 పరిష్కరించడం జరిగిందని మరో 26 వేల 836 పరిష్కరించాలన్నారు. వీటిలో ఫారం-6 కింద 9,072, ఫారం-7 కింద 13,332, ఫారం-8 కింద 4,432 పరిష్కరించాల్సి ఉన్నాయన్నారు. వీటిని ఈనెల 18వ తేదీలోపు పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు పూర్తికాని 17 సంవత్సరాలు నిండిన ప్రొస్పెక్టు ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందని వాటిని పరిశీలించిన పిమ్మట వారి వయస్సు జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబరు మాసాలలో ఎప్పుడైతే 18 సంవత్సరాలు నిండుతాయో వారిని ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించే వరకు ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులకు అవకాశం ఉంటుందన్నారు. 2024 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనప్పటికీ ఎన్నికల నామినేషన్ తేది వరకు ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, వీటిని సప్లమెంట్ ఓటర్ల జాబితా కింద ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, ఇఆర్వో లైన సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్డీవోలు ఏ.అద్దయ్య, జడ్పీ సీఈవో కే.సుబ్బారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సత్యనారాయణ, బాబ్జి, గీతాంజలి, ఆయా నియోజకవర్గాల ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ సహాయాలను సద్వినియోగం చేసుకోండి



అత్తిలి – డిసెంబర్ 17( ప్రభాత వార్త ): రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు కోరారు. అత్తిలి లో బిసి వసతి గృహంలో విద్యార్థుల తల్లితండ్రుల సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంటా విజేత నాగరాజు తో కలసి విద్యార్థులకు ప్లేట్లు , గ్లాసులు , దుప్పట్లను ఎంపిపి అందచేశారు. వసతి గృహ సంరక్షణ అధికారి చదరం తులసీరావు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవములు



ఆగిరిపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త : శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో , స్థానిక కోదండ రామాలయంలో, నెక్కలం అడ్డరోడ్డు శ్రీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవములు వైభవంగా ప్రారంభమైనవి. వేకుజామా సుప్రభాత సేవ అర్చన తిరుప్పావై ప్రవచనము తదితర కార్యక్రమంలో వైభవంగా నిర్వహించారు. శోభనాచల స్వామి వారి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమం ఆలయ కార్య నిర్వహణ అధికారిని ఎన్ భవాని పర్యవేక్షణలోఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు జి అనంత కృష్ణ లీల మనోహర్ ప్రసాద్ నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు ఫెంక్షనే జీవనాధారం


ఆగిరిపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త : స్థానిక ఎలిమెంటరీ పాఠశాల లో ఆదివారం మండల ఫెన్షన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఫెక్షనర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్ అధ్యక్షుడు వహించి మాట్లాడుతూ పీకే నక్కరాకు నివాళులర్పించి ఆయన చేసిన కృషి వల్లే విశ్రాంత గవర్నమెంట్ ఉద్యోగులు పెన్షన్ సౌకర్యంతో జీవనం సాగిస్తున్నారని అన్నారు విశ్రాంత ఉద్యోగుల సలహాలు సమాజానికి చాలా అవసరం అని ఉపాధ్యాయ దినోత్సవం రోజున విశ్రాంతి ఉపాధ్యాయులకు సన్మానించడం జరుగుతుందన్నారు. విశ్రాంతి ఉపాధ్యాయుడు మడుపల్లి శివరామమూర్తికి శాల తో సన్మానించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ సూర్యనారాయణ రాజు పలువురు ఫెన్ష్నన్ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీల మానవహారం




వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 17 :గ్రామాలలో ఉన్న సచివాలయ సిబ్బంది, రెవెన్యూ తదితర ఉద్యోగులు అర్ధరాత్రి అపరాత్రి లేకుండా ఆదివారం అనేది కూడా చూడకుండా తాళాలు బ్రద్దలు కొడుతూ ఉంటే మరోపక్క రాష్ట్ర మంత్రి మేము తాళాలు బద్దలు కొట్టమని చెప్పలేదు అని చెప్తున్నారు ఎవరిని నమ్మాలి ఏది ఏది నమ్మాలి ఏమైనా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె విరమించేది లేదంటూ ఆదివారం సైతం అంగన్వాడీలు ఆందోళన నిర్వహించారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో అంగన్వాడీలకు మద్దతుగా మద్దతు దారులు వచ్చి ఆందోళనలో పాల్గొని మానవహారం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలను కేవలం వోటర్లుగా చూస్తున్న ప్రభుత్వానికి గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు. ఈ సమ్మెకు కారణం కేవలం ప్రభుత్వ వైఖరే కారణమని అన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ ఆయాలు, వర్కర్లు పాల్గొన్నారు.

### రంగాపురం గ్రామంలో రెండో అన్నవరంగా ప్రసిద్ధి చెందిన రంగాపురం గ్రామంలో ఈనెల 17వ తేదీ నుండి భోగి వరకు ధనుర్మాస ఉత్సవాలు



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 17: లింగపాలెం మండలం రంగాపురం గ్రామములో రెండవ అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సత్యన్నారాయణ స్వామి వారి ఆలయంలో ధనుర్మాసం గోదంబ అమ్మవారి ఊరేగింపు గ్రామంలో భోగి పండుగ వరకు అమ్మవారి ఊరేగింపు శేషాద్రి తెలిపారు. ప్రతి రోజు 5 గంటల నుండి 6 జరుగుతాయని రంగాపురం ఆలయ గుమస్తా గోపి, భక్తులు ఈ ఆలయాన్ని దర్శించి శ్రీ సత్యన్నారాయణ సందర్భంగా ఈరోజు 17 వ తేది నుండి జరుగుతుందని, ఈ నెల 17వ తేదీ నుండి జరుగుతుందని ఆలయ గుమస్తా గోపి, పూజారి గంటల వరకు ప్రత్యేక పూజలు నిర్వహించడం పూజారి శేషాద్రి విలేకరులకు తెలిపారు. కావున స్వామి వారి అనుగ్రహం పొందుతారని కోరారు.

## ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం



వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 17: సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా మండలంలోని రాయకుదురు, తోలేరు, తోకలపూడి గ్రామాలలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం విశేష ద్రవ్యములతో ఘనంగా అభిషేకములు చేసి నూతన వస్త్రములు అలంకరించి పెండ్లి కుమారుని చేయటం జరిగినది. సాయంత్రం స్వామివారి కల్యాణం ఘనగా నిర్వహించడం జరిగింది. రాయకుదురు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం కాయల నానిబాబు –అనంత ఈశ్వర లక్ష్మీతాయారు దంపతులచే ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## బి సి విద్యార్థులకు గ్రూపు 1,2 ప్రిమినరీ కి ఉచిత శిక్షణ

### జిల్లా బీసీ సాధికారత అధికారి గణపతి రావు



భీమవరం డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రభుత్వం ప్రకటించిన ఏపీపీఎస్సీ నిర్వహించే గ్రూపు 1, 2 ప్రిలిమినరీ పరీక్షలకు అర్హత కలిగిన బీసీ విద్యార్థులకు ఖిసి పడి సత్కశ ద్వారా ఉచితశిక్షణ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా జీవి ఆర్ కె గణపతిరావు ఆదివారం నాడు ఒక ప్రకటనలో పంపిన వారికి ఈనెల 27 నుంచి 100 మంది అభ్యర్థులకు కార్యక్రమం, స్టడీమెటీరియల్, స్టైఫండ్ అంద చేస్తామని డిగ్రీ అర్హతలను సమర్పించాలని సూచించారు. బీసీలకు లక్ష రూపాయలు ఆదాయం ఉండాలన్నారు.. కులం ఆదాయ కు పశ్చిమగోదావరి జిల్లా నుంచి వెనుకబడిన తరగతుల సాధికారత అధికారి తెలిపారు. ఈనెల 22 నాటికి దరఖాస్తులు 45 రోజులు వరకు ఉచిత శిక్షణ తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి ఇంటర్ రూపాయలు, ఎస్సీ ఎస్టీలకు రెండు లక్షల ధ్రువీకరణలు జత చేయాలని సూచించారు వివరాల కోసం 99123 94799,9182897974 నెంబరు లను సంప్రదించాలని గణపతి రావు సూచించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సాబ్జీకి ఘన నివాళులు



వీరవాసరం, ప్రభాతవార్త ,డిసెంబర్ 17: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సాబ్జీ సంస్మరణ సభ స్థానిక యుటిఎఫ్ భవనం నందు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సిహెచ్ కుమార్ బాబ్జి మాట్లాడుతూ ఉద్యమ నేత సాబ్జి లేని లోటు ఎవరు తీర్చలేనిదన్నారు. ప్రతి విషయం పైన అవగాహన ఉండి ఉద్యమాలకు ఊపిరి పోసే విప్లవ జ్యోతి సాబ్జీ మరణం తమకు తీర్చలేని లోటని అన్నారు. ఉపాధ్యాయులు సాబ్జీతో తమకు ఉన్న అనుబంధాన్ని బాధాతప్త హృదయంతో వ్యక్తపరిచారు. సాబ్జీ ఆశయాల సాధనే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని జివివి రామానుజరావు అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముద్రగళ్ళ శ్రీనివాస్, మాజీ ఎంపిపి జుత్తిగ నరసింహమూర్తి, దేవి రెడ్డి పుల్లారావు, నేలపాటి ప్రసాద్ బాబు, పంపన సాయిబాబా, కూర్మాల మధుచంద్రగుప్త, ఆకెన గోవిందరాజులు, గుబ్బల శ్రీలక్ష్మి, కడలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోడూరులో కాపు మండపం శంకుస్థాపన



పోడూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త : కాపుల సంక్షేమానికి ఆసరాగా ఉంటానని వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. ఆదివారం గ్రామంలో ప్రభుత్వ నిధులు రూ .25 లక్షల నిధులతో నిర్మిస్తున్న కాపుల కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపనకు ముఖ్య అధితిగా పాల్గొని మాట్లాడారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ శ్రీమతి సబ్బితి సుమంగళి సాగర్, గ్రామ సర్పంచ్ శెట్టి బత్తుల సువర్ణ రాజు , వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు , ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చేకూరి సూరిబాబు , దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయి బాబా , కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్ర రావు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీ రాజు , కాపు సంఘం నాయకులు జడ్డు కృష్ణ మూర్తిగారు, కాపు సంఘం అధ్యక్షులు అడపా శంకరరావు , కాపు సంఘం నాయకులు జడ్డు చిన జోగేశ్వరరావు , ఉగ్గిరాల కాశీ , ఉగ్గిరాల చంటి గారు తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.
పశ్చిమ గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577

## జిఓ 117 ను రద్దు చేయండి.




అత్తిలి – డిసెంబర్ 17( ప్రభాత వార్త ): ఉపాధ్యాయులకు ప్రతిబంధకంగా ఉన్న జిఓ 117 ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలనీ ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఐ . రాజగోపాల్ కోరారు. తణుకు బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘ సమావేశంలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలనీ , జులై నుండి మధ్యంతర భృతిని విడుదల చేయాలనీ , పాత బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ . వీరభద్రరావు , కార్యదర్శి వి. రామమోహన్ , తణుకు శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్ . జయరాజు తదితరులు పాల్గొన్నారు. తొలుత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీచర్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతికి సమావేశం సంతాపం ప్రకటించింది.

## ఏస్ ఎఫ్ ఐ కార్యదర్శి కి సత్కారం




అత్తిలి – డిసెంబర్ 17( ప్రభాత వార్త ): భర్త , అత్త మామల వరకట్నం వేధింపులతో వివాహిత ఆత్మ హత్య. అత్తిలి – డిసెంబర్ 17( ప్రభాత వార్త ): భర్త , అత్త , మామలు పెట్టె వరకట్నం హింసలు తట్టుకోలేక తన కుమార్తె ఆత్మ హత్య చేసుకుందని అత్తిలి కి చెందిన బోణం రత్నం ఫిర్యాదు చేసినట్లు అత్తిలి ఎస్ ఐ. వి . రాంబాబు తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం అత్తిలి కి చెందిన బో ణం నాగేశ్వరరావు కుమార్తె పోసిన బేబీ నాగ లక్ష్మి వంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మ హత్య చేసుకుందని తెలిపారు. నాగలక్ష్మి కీ తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలం పాలెం గ్రామానికి చెందిన పోసిన రాజా తో 2022 జూన్ 19 న వివాహం జరిగిందని తెలిపారు. కట్నంగా 2.5 లక్షలు 5 కాసుల బంగారం ఇతర లాంఛనాలతో పాటు 50 వేలు ఆడపడుచు కట్నంగా ఇచ్చారన్నారు. 6 నెలలు నాగ లక్ష్మిని బాగా చూసుకున్నారని తెలిపారు. రాజా అక్రమ సంబంధం పెట్టుకుని డబ్బు , బంగారం దుర్వినియోగం చేసాడని తెలిపారు.

## నూతన ధర్మకర్తల మండలి నియామకానికి ప్రకటన విడుదల

పెనుమంట్ర, డిసెంబర్–17, ప్రభాతవార్త: : పెనుమంట్ర మండలం నత్తారామేశ్వరం లో వేంచేసియున్న శ్రీ రామేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నూతన ధర్మకర్తల మండలి నియామకమునకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్, కాకినాడ వారు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఈ ఉత్తర్వులు ప్రకారం ధర్మకర్తలుగా ఆసక్తిగల సభ్యులు 20 రోజులలో అనగా వచ్చే నెల 04 తేదీ లోపు లోగా ధరఖాస్తులు సమర్పించవలసినదిగా ఆలయ అధికారులు కోరారు.

## అనారోగ్యం తో ఉన్న రవీంద్ర కు మానవతా సహాయం



ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 17 : వయస్సుతో సంబంధం లేకుండా ఆధునిక కాలంలో మనం తీసుకునే ఆహార అలవాట్లు మానసిక ఒత్తిడి ఆర్థిక సంక్షోభం వంటి కారణాలవల్ల చిన్న వయసు వారి నుండి పెద్ద వయసు వారి వరకు షుగరు బిపి క్యాన్సర్ వంటి భయంకరమైన రోగాలు మనుష లు గురవుతున్నారని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బొమ్మ మోహన్ అన్నారు కొయ్యలగూడెం మండలం దిప్పకాయల పాడు పంచాయతీ పరిధిలో ఉన్న తంగేళ్ళగూడెం గ్రామంలో నివసిస్తున్న కారం రాజా రవీంద్ర అనే వ్యక్తి ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురి అవ్వడంతో స్వచ్ఛంద సంస్థ సేవ మూర్తులు రాజాకు 5000 రూపాయల నగదును ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని ఆదివారం తన స్వగృహంలో చేతులకు అందజేశారు తిప్ప కాయలపాడు గ్రామానికి చెందిన గెడ సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతున్న రవీంద్ర కు 2000 రూపాయల నగదును చికిత్స నిమిత్తం అందజేశారు బాధితుడు రవీంద్ర మాట్లాడుతూ నాకు ఆర్థిక సహాయం చేసిన మానవతా స్వచ్ఛంద సంస్థకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అని చెప్పారు మానవతా స్వచ్ఛంద సంస్థ ఎంతోమంది వ్యక్తులకు సమస్త ద్వారా సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషించ దగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో ముప్పనపల్లి వెంకటేశ్వరరావు గెడ సుబ్బారావు ఆర్ఎంపి వైద్యుడు చంటి రిటైర్డ్ కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ మోహన్ విద్యాసంస్థల అధినేత స్వామి దిద్దే ప్రసాద్ భీమరాజు రాజారావు మొదలగు వరు పాల్గొన్నారు

## అంతర్జాతీయ పూర్ణకుంభ పురస్కారానికి రంగసాయి ఎంపిక



భీమవరం డిసెంబర్ 17 ప్రభాతవార్త : రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో భీమవరం సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి పూర్ణకుంభ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు మహాసభల ఆంధ్ర సారస్వత పరిషత్ సభ్యులు, భీమవరం ఎస్టీవో అల్లూరి రవివర్మ, కంతేటి వెంకటరాజు తెలిపారు. శనివారం రంగసాయిని కలిసి ఈ ఎంపిక విషయాన్ని తెలియజేశామని తెలిపారు. జనవరి 5,6,7 తేదీల్లో రాజరాజనరేంద్రుల వారి పట్టాభిషేక సహస్రాబ్ది సందర్భంగా రాజమండ్రి గేట్ కళాశాలలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థలు సంయుక్త అధ్వర్యంలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరగనున్నాయని, రాష్ట్రంలోని సంఘం సేవకులకు పూర్ణ కుంభ పురస్కారాలను అందిస్తున్నామని, దీనిలో భీమవరం నుంచి చెరుకువాడ రంగసాయి ఈ పురస్కారానికి ఎంపిక అయ్యారని వారు తెలిపారు. జనవరి 5న ఈ పురస్కారం అందిస్తామని తెలిపారు.

## జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషల్ నూతన అధ్యక్షులుగా కృష్ణంరాజు



భీమవరం డిసెంబర్ 17 ప్రభాతవార్త : జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషల్ (జేసీఐ) భీమవరం పట్టణ అధ్యక్షులుగా పేరిచర్ల కృష్ణంరాజు ఎన్నికైయ్యారు. స్థానిక అంకాల ఆర్ట్స్ అకాడమీలో జరిగిన జేసీఐ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు కృష్ణంరాజు మాట్లాడుతూ లీడర్ షిప్ ఆర్గనైజేషన్ అనేది ఎంతో ముఖ్యమని, సర్వీస్ చేయడానికి ఎన్నో ఆర్గనైజేషన్ లున్నాయని, మనిషి ఎదగడానికి ఆర్గనైజేషన్ తక్కువగానే ఉంటాయని అన్నారు. నేటి యువత కమ్యునికేషన్ సిల్క్స్ ను పెంపొందించుకోవాలని, మన సిల్క్స్ తోనే మన భవిష్యత్ కు పునాది అని అన్నారు. జేసిఐ మల్టిబుల్ చైర్ పర్సన్ సిహెచ్ కృష్ణంరాజు, జోన్ ప్రెసిడెంట్ కే కృష్ణ భాస్కర్ , అడ్మనిస్ట్రేటివ్ మెంబర్ జి మనోహర్, జోన్ వైస్ ప్రెసిడెంట్ బీవి మనోజ్ విష్ణు మాట్లాడుతూ భవిష్యత్ లో ఎలా ఎదగాలి అన్నదే మా లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు కృష్ణంరాజును సత్కరించారు. కార్యక్రమంలో జి సత్యనారయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, బోండా రాంబాబు, ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, నడిపల్లి మహేష్, నాచు శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల పునరావాసంపై బీజేపీ వైఖరి స్పష్టం చేయాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పోలవరం నిర్వాసితుల పునరావాసంపై బీజేపీ తన వైఖరి స్పష్టం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్‌చేశారు. ఆదివారం జంగారెడ్డిగూడెంలో సీపీఎం మండల కమిటి సమావేశం ఎ.ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పర్యటన సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారన్నారు. అయితే, పోలవరం పునరావాసంపై మాట దాట వేశారన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని విభజన హామీల్లో అంగీకరించి నిధుల కేటాయింపు, నిర్మాణ పర్యవేక్షణ చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటి సభ్యులు జోడే సూర్యచంద్రరావు, జి.సూర్యకిరణ్, బొడ్డు రాంబాబు, యాగంటి సీత తదితరులు పాల్గొన్నారు.

## 28న ఏపీయుడబ్ల్యుజే జిల్లా తొలి కార్యవర్గ సమావేశం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో ఈ నెల 28వ తేదిన ఏపీయుడబ్ల్యుజే నూతన కార్యవర్గ తొలి సమావేశం నిర్వహించనున్నట్టు జిల్లా అధ్యక్షుడు కేపీకే.కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపట్టబోయే పలు అంశాలపై ఈ సమావేశంలో ప్రస్తావించనున్నట్టు తెలిపారు. జిల్లా కమిటి, ఎలక్ట్రానిక్ మీడియా, కమిటీ సభ్యులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## లక్కవరంలో శ్రీరామకోటి సప్తాహ మహోత్సవాలు ప్రారంభం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంలో ఆదివారం శ్రీరామ కోటి సప్తాహ మహోత్సవాలు ప్రారంభించారు. ఉత్సవ కమిటి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ ద్విచక్రవాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని జంగారెడ్డిగూడెం డీఎస్పీ ధనుంజయుడు సూచించారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెంలోని నేషనల్ హైవే 516పై ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు కార్యక్రమం ట్రయినీ డీఎస్పీ దివ్య, ఎస్సై మల్లిఖార్జున్‌రెడ్డి, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ధనుంజయుడు మాట్లాడుతూ కుటుంబానికి నువ్వే దిక్కు అన్న విషయాన్ని వాహనదారులు గుర్తించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి గెలుపునకు పనిచేస్తాం...!



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు పార్లమెంట్ సీటులో బీజేపీ అభ్యర్థి గెలిపించే ప్రయత్నంగా పనిచేస్తామని ఆ పాఈర్ట పట్టణాధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం జంగారెడ్డిగూడెంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ జిల్లా జాతీయ కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉజ్వల యోజన పథకం కింద పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌ను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, ఎవరూ సొమ్ములు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. గ్యాస్ కనెక్షన్లు పొందడానికి బీజేపీ సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి బ్రహ్మాజీ, పట్టణ ఉపాధ్యక్షుడు కుడిపూడి వెంకటేశ్వరరావు, తాటికొండ సుధాకర్,యువమోర్చా పట్టణాధ్యక్షుడు సాయిసింగ్ తివారీ పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్యులు సహకరించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్యులు పూర్తిగా సహకరించాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెంలో నూతనంగా నెలకొల్పిన సాయిదుర్గ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు తూటికుంట సాయికుమార్, డాక్టర్ అత్తిలి పోశేశ్వరరావు స్వాగతం పలికి, ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను వివరించారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, వైసీపీ నాయకులు మండవల్లి విజయసారథి, మేడవరపు విద్యాసాగర్, చిటికెల అచ్యుతరామయ్య, కాంగ్రెస్ నాయకులు జెట్టిన గుర్నాథరావు,పెనుమర్తి రామ్‌కుమార్, బొమ్మాజీ అనిల్, రావూరి కృష్ణ, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, ఎంఎస్.రామారావు, దాసరి శేషు, ఆకుమర్తి రామారావు, పలువురు కౌన్సిలర్లు, వైద్యులు పాల్గొన్నారు.

## పెదనిండ్రకొలనులో బాలోత్సవ్



నిడమర్రు, డిసెంబరు 17, ప్రభాతవార్త : నిడమర్రు మండలం పెదనిండ్రకొలను గాంధీ భవన్‌లో ఆదివారం మాజీ మంత్రి చింతలపాటి వరప్రసాదమూర్తి రాజు 104వ జయంతి సందర్భంగా బాలోత్సవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జానపద, ఏకపాత్రాభినయం, ఫ్యాన్సీడ్రెస్, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యమే చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 2కు శాపం

## -మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య ధ్వజం

చాట్రాయి, డిసెంబర్ 17, (ప్రభాతవార్త): పాలకుల నిర్లక్ష్యం కారణంగానే మెట్ట ప్రాంత రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడే చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 2 పనులకు బ్రేక్ పడిందని నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య ఆరోపించారు. ఆదివారం చాట్రాయిలో ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయకపోవడం పై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత నెల 17వ తేదీన నూజివీడుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానని వేలాదిమంది ప్రజల మధ్యలో హామీ ఇచ్చారని నేటికీ నెలరోజులు పూర్తి అయినప్పటికీ ఒక తట్ట మట్టి కూడా ఎత్తకపోవడంపై జగనన్నకు గుర్తు చేద్దాం అనే కార్యక్రమాన్ని రూపొందించేందుకు కార్యాచరణ ప్రణాళిక రంగం సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రికి అనేక పనులు ఉంటాయని ఆయన ఇచ్చిన హామీలను గుర్తుచేసే పనులు చేయించాల్సిన బాధ్యత స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే పైన ఉంటుందని దీనిలో నూజివీడు ఎమ్మెల్యే ఏ మేరకు ప్రయత్నం చేశారో చెప్పాలని నిలదీశారు. వచ్చే ఏడాది మార్చి నెలలో ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆనాటికి ఈ పథకం పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మెట్ట ప్రాంత రైతాంగానికి తాగునీరు సాగునీరు సమస్య ఉత్పన్నం కాకుండా ఈ ప్రాంతాన్ని చేయాలని ఆలోచనతో చేపట్టిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేయటంపై ఆయన తీవ్ర స్థాయిలో గళమెత్తారు. ఈ పథకం పూర్తి అయితే కేవలం నూజివీడు నియోజకవర్గ విషయానికొస్తే చాట్రాయి మండలంలోనే 11,300 ఎకరాలు సాగులోకి వస్తాయని, అదేవిధంగా ముసునూరు మండలంలో 3,200 ఎకరాలు, నూజివీడు మండలంలో 14,200 ఎకరాలు మొత్తం 28,700 ఎకరాలు సస్యశ్యామలం అయ్యే విధంగా అధికారులు డిజైన్ చేశారని ఈ పథకం పూర్తి చేయకపోవడం వల్ల నూజివీడు నియోజకవర్గంలో రైతాంగం ఎంత నష్టపోయారో తెలుసుకోవాలని చెప్పారు. అంతేకాకుండా ఈ పథకం పూర్తి అయితే గ్రామాలలో తాగునీటి సమస్య కూడా ఉత్పన్నం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ పథకం కోసం ఇప్పటికే వేల కోట్లు ఖర్చు చేశారని కేవలం రెండు వేల కోట్లు ఖర్చు చేస్తే ఈ పథకం వినియోగంలోకి వచ్చి రైతాంగానికి సాగునీటి సమస్య లేకుండా ఉండే అవకాశం ఉండని చెప్పారు. రైతులు పంటలు బాగా పండించుకుంటే ఆర్థికంగా మెరుగుపడి వారి జీవన విధానమే మారిపోయే అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి గొప్ప ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులకు నష్టం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పనులు ఎన్నికలలోపు పూర్తిచేస్తే తాను నూజివీడు నియోజకవర్గానికి మేలు జరుగుతుందని ఆశించి తాను పోటీ నుండి కూడా తప్పుకోవటానికి సిద్ధంగా ఉన్నానని రైతుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. రైతులకు మేలు చేయాలని లక్ష్యంతోనే చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువను ఈనెల



21న రైతులతో సూరంపాలెం నుండి కాలువ మీదగా చీపురుగూడెం అక్కిరెడ్డి వరకు ప్రయాణించి పరిశీలించాలని నిర్ణయించుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ పథకం పూర్తి చేయకుండా ఎన్నికల సమయంలో ఓట్లు కోసం వస్తే రైతులు తిరగబడటం ఖాయమని ఆయన చెప్పారు. ముఖ్యంగా చాట్రాయి సెంటర్లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండని నిత్యం ప్రజల ద్వారా తెలుసుకుంటున్నానని వెంటనే రోడ్డు వెడల్పు చేసి చాట్రాయిని సుందరవదనంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో మెయిన్ సెంటర్లో మా ఇల్లే ఉన్నందున రోడ్డు వెడల్పు కు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వ నష్టపరిహారం తీసుకోకుండా ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పడంతో ప్రజలు చప్పట్లతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కోట జోషి, ఉత్తనూరి సుబ్బారెడ్డి, మేకల చందు, నాగమల్లేశ్వరరావు, కొమ్ము సుజన రావు, గోళ్ళ సురేష్, దారా సుందరం, ములగలంపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులచే గొబ్బిళ్ళ పూజలు

భీమవరం డిసెంబర్ 17 (ప్రభాతవార్త): ధనుర్మాసం సందర్భంగా గునుపూడిలోని బంటర్లతోట వారి వీధిలోని శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానం వద్ద సంప్రదాయ బద్ధంగా చిన్నారులచే గొబ్బిళ్ళ సంబరాల పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఆలయ అర్చకుల ప్రత్యేక పూజలను నిర్వహించారు. బళ్ల శశిధర్, లక్ష్మి దంపతులు కుమార్తె హర్షశ్రీ, 20 మంది చిన్నారులచే గొబ్బిళ్ళ పూజలు నిర్వహించారు.



## ఎన్నికల కోడ్ రాకుండా అమ్మవారి గుడి పనులు పూర్తి చేస్తా: ఎమ్మెల్యే చెరుకువాడ

పోదూరు,డిసెంబర్ 17, (ప్రభాతవార్త): మండలంలోని గుమ్ములూరు శివారు రావిగొప్పులో 15 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న విజయ దుర్గ అమ్మవారిని మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు సందర్శించారు.ఎన్నికల కోడ్ రాకుండా గుడి నిర్మాణం పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో సంబంధం లేకుండా గుడి నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. బీసీలు ఉన్నచోట ఆలయాలలో పూజలు ఖచ్చితంగా సంఘ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. బీసీల ఉన్నచోట ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు.అలాగే గ్రామాల్లో ఉండే దేవాలయాల్లో ఖచ్చితంగా దీపారాధన చేయాల అన్నారు.తద్వారా గ్రామస్తులు సుఖ శాంతులతో ఉంటారు.గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే రంగనాథ రాజు కి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ



సత్యత సుమంగళి, ఇందుకూరి సీతారామరాజు, చినబాబు శివాజీ రాజా, గ్రామ సర్పంచ్, గుమ్ములూరు గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రమేష్, పోతుముడి రామచంద్రరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామకోటయ్యతో జతకట్టిన మాజీ సర్పంచ్ జోషి



చాట్రాయి, డిసెంబర్ 17, (ప్రభాతవార్త): చాట్రాయి మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోట జోషి నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య తో జతకట్టారు. రామకోటయ్యతో కలిసి పని చేసేందుకు ముందుకు రావడంతో జోషి స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో రామకోటయ్య సత్కరించారు. ఈ సందర్భంగా రామకోటయ్య మాట్లాడుతూ పేదల జీవితాలలో వెలుగు నింపేందుకే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. జోషి వెంట అనుచరులు భారీగా తరలిరావడంతో రామకోటయ్య ఆనందం వ్యక్తం చేశారు. పేదవారి జీవన విధానంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నానని ఈ మహా యజ్ఞంలో మీరందరూ పాత్రులు కావటం నా అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆ పేట వాసులు మాట్లాడుతూ తమ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందుకు నాలుగు సెంట్ల స్థలము ఉందని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయటానికి ఏ ఒక్కరూ ముందుకు రాలేదని చెప్పారు. ఈ కమ్యూనిటీ హాల్ వల్ల తమకు ఎంతగానో ఉపయోగంగా ఉ ఒటుందని రాజకీయ నాయకులను అడగటమే కానీ క్రియ జరగలేదని చెప్పడంతో స్పందించిన రామకోటయ్య తక్షణమే పనులు ప్రారంభించాలని దానికి కావలసిన నిధులు తాను స్వయంగా అందిస్తానని హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసులు రామకోటయ్య జిందాబాద్, రామకోటయ్య నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జేజేలు పలికారు. రామకోటయ్య తో కలిసి కార్యాలు కల్పించాలని లక్ష్యం తనకు ఉందని పేదలందరికీ అండగా ఉ ఒటానని హామీ ఇచ్చారు. అనంతరం తన నివాస వద్దకు పోతనపల్లి నుండి సుమారు 50 మంది యువకులు తరలి వచ్చి ఆయనకుమద్దతు తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెం గ్రామం నుండి సుమారు 70 మంది యువకులు తరలివచ్చి రామకోటయ్య బాటలో నడుస్తామంటూ మద్దతు ప్రకటించారు. దీనితో చాట్రాయి గ్రామం రామకోటయ్య మద్దతుదారులతో కిటకిటలాడింది.



చాట్రాయిలో రామకోటయ్యకు ఘన స్వాగతం:
గత నాలుగు మాసాల నుండి రాజకీయాల్లో చురుగ్గా తిరుగుతున్న రామకోటయ్య తన స్వగ్రామమైన చాట్రాయి మొట్టమొదటిసారిగా రావడంతో రామకోటయ్యకు వందలాదిమంది ప్రజలు జేజేలు పలుకుతూ స్వాగతం చెప్పారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చడంతో పాటుపుష్పాలను రామకోటయ్యపై వెదజల్లుతూ రామకోటయ్య నాయకత్వం వర్ధిల్లాలంటూయువత భారీ ఎత్తున నినాదాలు చేశారు. దీనిపై స్పందించిన ఆయన దొనబై చూపిన అభిమానానికి ముగ్ధుడిని అయ్యానని ప్రజలందరికీ అండగా ఉండటంతో పాటు మీ కష్టసుఖాలులో నీడగా నిలుస్తానని చెప్పారు. స్వగ్రామం కావడంతో తెలిసిన వారందరినీ పలకరిస్తూ ముందుకు అడుగులు వేశారు.

## జంగారెడ్డిగూడెంలో డ్రంకెన్ డ్రైవ్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో ఆదివారం సీఐ రాజేష్, ట్రయినీ డీఎస్పీ దివ్య ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ రాజేష్ తెలిపారు.

## ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు కృతజ్ఞతలు తెలిపిన భక్తులు



పెనుమంట్ర-ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం నుంచి హిందూ మహా పాదయాత్ర లో భాగంగా ద్వారకాతిరుమల కాలినడకతో వెళ్లిన భక్తులు పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు

## ఆకట్టుకున్న మహాకరుణ-శాకాహార ర్యాలీ



పెనుమంట్ర-ప్రభాతవార్త : పెనుమంట్ర గ్రామంలో భూపతిరాజు శ్రీనివాసరాజు-శ్రీమతి సాయిగీత దంతులచే నిర్మించబడిన జగద్గురు డా.బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ధ్యానమందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో మహాకరుణ-శాకాహార ర్యాలీ అందర్నీ ఆకట్టుకుంది. ఆదివారం జరిగిన ఈ ర్యాలీ లో శాకాహార ప్రాముఖ్యతను తెలుపుతూ నినాదాలు చేస్తూ, కరపత్రాలు పంచుతూ ఫ్ల-కార్డులు ప్రదర్శన చేపట్టారు. ఈ ర్యాలీ సాంబయ్య చెరువు గట్టు, బ్రహ్మణ చెరువు గ్రామాల వీధుల గుండా జరిపారు. ఈ ర్యాలీని పెనుమంట్ర శివాలయం వద్ద జిల్లా ఎస్ ఎస్ ఎం అధ్యక్షులు రుద్రరాజు పెద్దివర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస స్పిరిచ్యువల్ సైన్సు అకాడమి కో- ఛైర్మన్ డా.బలరామ్ ప్రతాప్ కుమార్, కె.వి.ఎస్ వాస్, సుబ్రహ్మణ్యం, సురేష్ కె.మోహన్, ఎస్.గోవిందు, జిల్లా కో -ఆర్డినేటర్ కె.వి.డి.ప్రసాద్ తో పిరమిడ్ మాస్టార్లు, ధ్యాన మిత్రులు, అహింసావాదులు, జంతు ప్రేమికులు పాల్గొన్నారు.. మధ్యాహ్నం పిరమిడ్ వద్ద జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో స్థానిక సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక పాల్గొని జ్ఞాన సందేశం ఇచ్చారు. తదుపరి సంగీత నాద ధ్యానం, చిన్నారులచే కోలాట నృత్య ప్రదర్శనలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అత్యద్భుతంగా నిర్వహించారు.

# సీఎస్‌టీఎస్ విద్యార్థుల విజ్ఞాన యాత్ర



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ఛత్రపతి శివాజీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గుంటుపల్లి, మహానాగ పర్వతం, జీలకర్రగూడెం తదితర ప్రాంతాల్లో ఆదివారం పర్యటించారు. విజ్ఞాన యాత్రలో భాగంగా ఆయా ప్రాంతాలను సందర్శించినట్లు కళాశాల చరిత్ర అధ్యాపకులు బి.అశోక్ తెలిపారు. అధ్యాపకులు నాగేశ్వరరావు, వి.హనుమంతరావు, ఎం.శ్రీనివాసరావులు మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు విద్యార్థులను అభినందించారు.

# నిడదవోలులో ఘనంగా నిర్వహించిన పెన్షనర్స్ డే



నిడదవోలు డిసెంబర్ 17 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో విద్యుత్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సంఘాల ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పెన్షనర్ల సంఘ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బలగం అప్పారావు అధ్యక్షత వహించారు సందర్భంగా డిఎస్ నకర ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కీర్తి ఆంజనేయులు ఎలిపిన శేషగిరిరావు ఎన్ విశ్వామిత్ర పాండురంగారావు కొండా నిర్మల బొజ్జ పాపారావు కే రంగాచార్యులు శ్రీ రామారావు కొన్న సుబ్రహ్మణ్యం షరీఫ్ మురళి గంగుమళ్ళ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ ఉద్యోగులకు సన్మానం**
రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే సందర్భంగా స్థానిక బీసీ కమ్యూనిటీ హాల్ నందు విశ్రాంత విద్యుత్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు అడబాల నరసింహ కోండల రాయుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జి శ్రీనివాస నాయుడు శ్రీమతి సుమలత దంపతులు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ఏపీ ఈపీడీసీఎల్ బలబద్ర వీరభద్రరావు 8 మంది పెన్షనర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ కౌన్సిలర్ గోపిరెడ్డి శ్రీనివాస్ సింగలూరి వెంకట సత్యనారాయణ పుల్లూరి రామ్మూర్తి కడప సూర్యచంద్రరావు కొండ నిర్మల బలగం అప్పారావు రోటరీ క్లబ్ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు పల్లా సుబ్రహ్మణ్యం ముంగండ చిట్టిబాబు కొత్తపల్లి నాగేశ్వరరావు పాల భాస్కరరావు పితాని జార్జి చొప్పల మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే మిని మేనిఫెస్టో అమలు

నిడమర్రు, డిసెంబరు 17, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మినీమేనిఫెస్టో పథకాలను అమలు చేస్తామని టీడీపీ నాయకులు పసుపులేటి సుబ్బారావు, సంబంగి రంగారావు, మర్రాపు నాగరాజు అన్నారు. మండల కేంద్రమైన నిడమర్రులో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా శక్తి పథకం కింద 18 ఏళ్ళు నిండిన ప్రతీ మహిళకు నెలకు రూ. 1500లు నగదు, దీపం పథకం కింద ప్రతీ కుటుంబానికి మూడు గ్యాస్ బండలు, మహిళలకు ఉచిత బస్ సర్వీస్, తల్లికి వందనం పేరిట చదువుకునే పిల్లలు ఒక్కొక్కరికీ రూ. 15వేలు, 20లక్షల ఉద్యోగాలు భర్తీ, లేదంటే రూ. 3వేలు నిరుద్యోగ భృతి, రైతులకు ఏడాదికి రూ. 20వేలు, బీసీలకు రక్షణ చట్టం వంటివి అమలు చేస్తామన్నారు. టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జడ్పీ ఛైర్మన్ దంపతులను సత్కరించిన సత్యవోలు పూర్వ విద్యార్థులు

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలోని పెదపాడు మండలం సత్యవోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన 1988-1989 సంవత్సర పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అత్యంత ఆత్మీయతతో పలకరించుకుంటూ గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆహ్లాదకరంగా గడిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పద్మశ్రీ దంపతులను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.



## 55వ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర షష్టి మహోత్సవాలు

లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 17: లింగపాలెం మండలంలోని ఆశన్నగూడెం గ్రామంలో స్వయంభూగా వెలసియున్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవములు డిసెంబర్ 18వ తేదీ నుండి 22 వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా 18వ తేదీ పంచరత్నాలు, 19వ తేదీ భక్త రంజని, 20వ తేదీ సత్య హరిచ్చంద్ర నాటకం, 21 వతేది సప్త స్వరాలు అండ్ మ్యూజికల్ నైట్, 22 వతేది సినీ మ్యూజికల్ నైట్, 23 వ తేదీ అన్న సమారాధన కార్యక్రమం జరుగుతాయని ఆలయ కమిటీ వారు తెలిపారు.



## అట్టాసంగా పార్వతి సమేత నాగేశ్వర స్వామి కళ్యాణం



ఉండి. డిసెంబర్ . 17.ప్రభాతవార్త. : మండల పరిధిలోని పాముల పర్రు గ్రామంలో ఏం చేసి ఉన్న శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత నాగేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నులు పండుగ అటహాసంగా ఆదివారం జరిగింది. స్వామివారికి భక్తులు తెల్లవారుజాము నుండి అభిషేకాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే గ్రామానికి చెందిన మారిశెట్టి నరసింహారావు కావేరి పుణ్య దంపతులు పీటల మీద కూర్చుని పార్వతి సమేత నాగేశ్వర స్వామి కళ్యాణాన్ని అత్యంత వైభవపేతంగా పురజనుల మధ్య నిర్వహించారు. వేద పండితులు లంక సతీషు తాటిపాక పేరయ్య మంత్రోత్సవాల నడుమ కళ్యాణం జరిగింది. భక్తులు స్వామి వారికి ధూప, దీప, నైవేద్యాలు తో పూజలు చేశారు. అనంతరం స్వామివారిని గ్రామ పురవీధుల్లో మంగళ, వాయిద్యాలు, తీన్మార్, డబ్బులతో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ మారిశెట్టి రాంబాబు, కేశన యాదగిరి, పోతి నీడి లక్ష్మీనారాయణ, ముసలయ్య మాట్లాడుతూ పార్వతి సమ్మెత నాగేశ్వర స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలోని ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని పేర్కొన్నారు. గ్రామంలో ఆక్వా రంగం దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోతినేడి శ్రీనివాస్, కోమటి నాగేశ్వరరావు, గజ్జల కేశవరావు, గంధం రాంబాబు, కేసన్న సత్యనారాయణ, ఉమా మహేశ్వర రావు, సత్యనారాయణ, భాస్కరరావు, తోట మహంకాళి, వర్రె నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులు తాకిడి



మొగల్తూరు డిసెంబర్ 17 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం భక్తుల తాకిడి నెలకొంది అమ్మవారిని దర్శించేందుకు వివిధ జిల్లాల నుంచి ఉదయాన్నే భక్తులు పోటో ఎత్తారు భక్తులు అమ్మవారికి ముందుగా పసుపు కుంకుమ పూలమాలలతో అలంకరించి తమ వెంట తీసుకువచ్చిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి తమ వేడుకున్న మొక్కలు తీర్చమని అమ్మవారిని అడిగారు భక్తులకు ఎటువంటి అసకరం కలగకుండా ఆలయ ఈవో డి కృష్ణంరాజు ఆధ్వర్యంలో భక్తులకు పలు ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ కొల్లాటి రామారావు ఆలయ ట్రస్ట్ బోర్డ్ నెంబర్స్ గ్రామ సర్పంచ్ ఉపనాతి పుల్లయ్య గ్రామ ప్రజలు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జీలుగుమిల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బొమ్మారెడ్డి నియామకం

జీలుగుమిల్లి-ప్రభాతవార్త : జీలుగుమిల్లి ప్రెస్ క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే- అను బంధం) అధ్యక్షులుగా బొమ్మా రెడ్డి దుర్గా ప్రసాద్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జీలుగుమిల్లిలో ప్రెస్ క్లబ్ సమావేశం తలారి సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా వరుసగా నాలుగో సారి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కోల రాము, పాలడుగుల రామకృష్ణ, పాముల వర ప్రసాద్, బొలగాని సత్తి బాబు, నక్కా రవి, పోసిరావు, ప్రసాద్, మూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎటువంటి అనుమతులు లేకుండా చింత చెట్టును తొలగించి లక్ష రూపాయలు స్వాహా

ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 18 : వృక్షో రక్షో రక్షితః ఒక మొక్కని మనం నీరు పోసి పెంచితే ఆ మొక్క మనకు ఆక్సిజన్ ను సరఫరా చేసి మనలను కాపాడుతుంది .అటువంటి చరిత్ర గా చెప్పుకునే కొన్ని జాతి మొక్కలు ఉన్నాయి. అందులో మొదటిది చింత చెట్టు. రెండవది నేరేడు చెట్టు. గానుగ చెట్టు. వేప చెట్టు .ఎన్నో సంవత్సరములు తరతరాలు తరతరాలుగా ఎండకి వానకే పశువులకు మనుషులకు అన్ని విధాల తోడుగా మనుషులకు సహాయం చేసే , చరిత్ర కలిగినటువంటి చెట్లను, కలప మాఫియా చేతుల్లో కనుమరుగైపోతున్నాయి. కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం గ్రామం నుండి సరిపల్లి గ్రామం ,సుమారు ఐదు కిలోమీటర్ల దూరం నిత్యం సరిపల్లె గ్రామం నుంచి రహదారి వెంబడి కాలినడకన వెళ్లే ప్రయాణికుల కు నీడనిచ్చే విద్య నికేతన్ స్కూల్ వద్ద రంగమ్మ కోనేరు చెరువు దగ్గర ,సుమారు 150 సంవత్సరముల చింత చెట్టును కలప మాఫియా ఎటువంటి పర్మిషన్లు లేకుండా చెట్టును బెరన్ క్యూరింగ్ కు సుమారు లక్ష రూపాయలు విలువ కలప మాఫియా తీసుకుపోయింది అని ప్రజలు అనుకుంటున్నారు. ఫారెస్ట్ అధికారులు ,గ్రామ పంచాయితీ, అధికారులు రోడ్లు భవనాల శాఖ ,అధికారులు నుండి ఏ విధమైన పత్రము లేకుండా చెట్టును తొలగించారు అని చుట్టుప్రక్కల ప్రజలు అనుకుంటున్నార.



## అయోధ్య శ్రీరామ స్పర్శ అక్షింతలు వితరణ యోజన కార్యక్రమం

భీమవరం డిసెంబర్ 17 ప్రభాతవార్త ఆదివారం అయోధ్యలో భవ్యమైన రామ మందిరం నిర్మాణం, బాల రాముని ప్రతిష్ట జనవరి 22వ తేదిన జరుగుతరుణంలో ప్రతి హిందువు స్వాభిమానం నెరవేరుతున్నశుభ తరుణంలో అయోధ్య నుండి బాలరాముని స్వర్శాక్షింతులు మన భీమవరం నగరంకి చేరాయి. ఆ పవిత్రమైన అక్షింతులను ప్రతి హిందువుకి అందే విదంగా యోజన స మావేశం త్యాగరాజు భవనంలో, రాయలం కోదండ రామాలయం దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ క మిటీలు, భజన బృందాలు, హిదూ సంఘాలు, హిందూ బంధవులు పాల్గొని భీమవరం నగరం మరియు గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లడం జరిగింది. ప్రతి కుటుంబానికి వితరణ జనవరి 1 నుంచి ప్రారంభమవుతుంది. శ్రీరామ తీర్థ ట్రస్ట్ పేరు దేశమంతా ఈ కార్యక్రమం జరుగుతుంది.



# సైనికీకరణ అంశాల్లో విప్లవాత్మక మార్పులు

## ఆకాశమే హద్దుగా యువఅధికారులు ఎదగాలి

## గ్రాడ్యుయేషన్ పెరేడ్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపు



రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నుంచి స్వోర్డ్ ఆఫ్ ఆనర్‌ను అందుకుంటున్న ఫ్లయింగ్ ఆఫీసర్ అతుల్‌ప్రకాశ్

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 17, ప్రభాత వార్త:** వినూత్న ఆవిష్కరణలు సాంప్రదా యాల మధ్య సమతుల్యతను కాపాడుకుంటూనే దేశరక్షణ వ్యవస్థ బలోపేతానికి యువ అధికారులు కృతనిశ్చయంతో విధులు నిర్వహించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం నగర శివారు దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో జరిగిన గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. 213 మంది ఫ్లైట్ క్యాడెట్‌లు ఆరు నెలలు శిక్షణను పూర్తి చేసుకోగా వారిలో 25 మంది మహిళలు, భారతీయ నౌకా దళానికి చెందిన 8 మంది, కోస్ట్‌గార్డ్ నుంచి 9 మంది స్నేహపూర్వక దేశాలకు చెందిన ఇద్దరు ఉన్నారు. గ్రాడ్యుయేషన్ పెరేడ్‌లో పాల్గొన్న యువ అధికారులకు ముఖ్యఅతిధి వింగ్స్, స్కైప్‌ను ప్రదానం చేశారు. అంతకుముందు పెరేడ్‌ను రాజ్‌నాథ్‌సింగ్ పర్యవేక్షించారు. రక్షణ దళాల సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని యువ అధికారులను రాజ్‌నాథ్‌సింగ్ ప్రధాన ఉపన్యాసంలో కోరారు. సైనికీకరణకు సంబంధించి అంశాలులో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని తెలిపారు. నూతన ఆవిష్కరణలు ద్వారా సైనిక పరమైన సవాళ్లను అధికమించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. సాంప్రదాయం, ఆవిష్కరణలు మధ్య సమతుల్యత అవసరమని పేర్కొన్నారు. వినూత్నమైన ఆలోచనలు ఆదర్శవాదాన్ని ఎన్నటికి కోల్పోవద్దని తెలిపారు. నిరంతరం శ్రమిస్తూనే నీలా కాశం అంతఎత్తుకు యువఅధికారులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. త్రివిధ దళాలు దేశ రక్షణ వ్యవస్థను పటిష్ట పరచడం కోసం చేసిన త్యాగాలు నేటి తరం యువతకు ఆదర్శంగా ఉన్నాయ న్నారు.

అంతకు ముందు రక్షణ మంత్రిని ఎయిర్ స్టాఫ్ ఆఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి పెరేడ్ ప్రాంగణం వద్ద స్వాగతం పలికారు. శిక్షణా కాలంలో విశేష ప్రతిభ కనపరిచిన గ్రాడ్యు యేట్‌లకు రక్షణ మంత్రి ట్రోఫీలు బహుమతులు అందించారు. ఫ్లయింగ్ బ్రాంచ్ నందు ఉత్తము డిగా నిలిచిన ఫ్లైయింగ్ ఆఫీసర్ అతుల్ ప్రకాశ్ రాష్ట్రపతి ఫలకం, స్వోర్డ్ ఆఫ్ హానర్, గ్రౌండ్ డ్యూటీ బ్రాంచ్‌కు అమరేందర్ జీత్ సింగ్ రాష్ట్ర పతి పతకాన్ని అందుకున్నారు.

### అలరించిన ఆకాశ విన్యాసాలు

గ్రాడ్యుయేషన్ పెరేడ్ సందర్భంగా నిర్వహించిన ఆకాశ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భారతీయ వాయుసేనలో ప్రధాన యుద్ధ విమానంగా ఉన్న సుఖోయ్30 ఎంకెఐ, సూర్యకిరణ్ ఎయిరోబెటిక్ టీమ్, ఆకాంశ గంగ పారాట్రూపర్లు, ఎయిర్ వారియర్స్ డ్రిల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చేతక్, పిలాటిస్, హాక్, కిరణ్ హెలికాప్టర్, ట్రైనింగ్ విమానాలు వాయు విన్యాసాలులో పాలు పంచుకున్నాయి. పెరేడ్ ప్రారంభంలో ఆకాశ గంగ పారాట్రూపర్లు రెండు వేలు అడుగులు ఎత్తు నుంచి నిర్దేశిత ప్రదేశంలో కచ్చితత్వంతో ల్యాండ్ అవడం ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేసింది. ఎయిర్ వారియర్స్ డ్రిల్స్ ఆకట్టుకున్నాయి. ఇరవై మంది బృంద సభ్యులు నిర్వహించిన ప్రదర్శన వారి అకుంఠిత దీక్షా నైపుణ్యాలకు వేదికగా ఆకాడమి నిలించింది. సారంగ్ హెలికాప్టర్ బృందం నీలాకాశంలో చేసిన అద్భుతమైన విన్యాసాలు అబ్బుర పరిచాయి. ప్రపంచ ప్రఖ్యాత వాయుసేనకు చెందిన సూర్యకిరణ్ ఎయిరోబెట్ టీమ్ పరడ్‌కు ప్రత్యేకతను తెచ్చింది. ఆకాశంలో వివిధ ఆకృతులను ఆవిష్కరించడం ప్రమాద అంచులు వరకు వచ్చి రెప్పపాటులో తప్పించుకోవడం పైలట్‌ల శిక్షణకు మచ్చుతునకగా నిలుస్తుంది.

# జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకానికి 19వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సామాజికంగా, ఆర్ధికంగా వెనుకబడిన వర్గాల అభ్య ర్ధులకు లబ్ధి చేకూర్చి ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జననన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సా హకం పథకం కింద లబ్ది పొందేందుకు ఈ నెల 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఎస్ డిల్లీ రావు తెలిపారు ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి లక్షరూపాయలు, మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.50 వేల నగదు ప్రోత్సాహకం అందించనున్నట్లు వివరించారు. 2023లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అర్హులైన అభ్యర్ధులకు లక్షరూపాయల నగదు ప్రోత్సాహకం అందించేందుకు పోర్టల్‌లో ఉన్న వెబ్ లింక్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక నిఘా : పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

## ఆకస్మిక తనిఖీలు:భక్తులతో ముఖాముఖి



రశీదులను పరిశీలిస్తున్న ఇఓ కెయస్.రామారావు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీ శ్వరాలయ ఇఓగా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ఇఓ కె.యస్.రామారావుకు అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఆదివారం ఇఓ రామారావు సంస్క రణల కొరడా ఝుళిపించారు. ముఖ్యంగా ఆలయానికి విఐపిలు ఎవరు వస్తున్నారు? పారిశుద్ధ్యం పరిస్థితి ఏమిటి? ట్రాఫిక్ నియంత్రణ పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై దృష్టి సారించారు. అంతేకాక ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా భక్తులతో ముఖాముఖిగా ఆలయంలోని పరిస్థితిని సూచ నలేమిటి? అనే అంశాలను చర్చిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల దళారుల దందా పెచ్చుపెరిగిపోయి వ్యవస్థను సవాలుగా మారింది. దాంతో ఆదివారం కంచుగడప వద్ద ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేసారు. గతంలో ఈ రిజిస్టర్ పిఆర్ఓ కార్యాలయం, అద్దాల మండపం వద్ద ఏర్పాటు చేసి ఎవరెవరు? వస్తున్నారన్న విషయాన్ని నమోదు చేసే వారు. కానీ సిబ్బంది దళారుల ధాటికి తట్టుకోలేక నమోదు చేయటం మానుకున్నారు. ఆదివారం ఇఓ రామారావు కంచుగడప వద్ద ఏర్పాటు చేసి ఎవరు విఐపిలు ఎవరు టిక్కెట్లు కొంటున్నారు? ఎవరు ఫ్రీగా దళారులు తీసుకెళుతున్నారన్నది గుర్తిస్తున్నారు. అయితే దళారులకు ఆలయంలోని సిబ్బందికి కూడా వాటాలు లేకపోలేదు. దళారులను కట్టడి చేస్తే లోపల పని చేసే సిబ్బంది, అర్చకుల ఆదాయాలకు కూడా గండి పడుతుంది. మరి ఇఓ నిర్ణయం ఎలా అమలు జరుగుతుందో వేచి చూడాలి.

# 21న కలెక్టర్లతో సిఎం రేవంత్ కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** ఈ నెల 21న కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాన్ఫరెన్స్ నిర్వహిం చనున్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్య తలు తీసుకున్న తర్వాత జరుగుతున్న తొలి కాన్ఫరెన్స్ ఇదే. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టర్లంతా సిద్ధంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. భూ రికార్డుల్లో ముడిపడిన సమస్యలతోపాటు... కౌలు రైతుల గుర్తింపు వంటి అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అంతే కాకుండా కొత్త రేషన్ కార్డుల జారీ, మహాలక్ష్మి వంటి పథకాల అమ లుపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# యాసంగి పంటకు సాగునీరందేలా చర్యలు తీసుకోండి

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా రైతంగానికి యాసంగి పంటకు నీళ్లు అందించాలని అందుకు అవసరమైన నీటిని మిడ్ మానేరు నుంచి రంగనాయక సాగర్‌కి నీటిని పంపుచేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. సిద్దిపేట జిల్లా రైతాంగ ప్రయోజ నాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెలుతున్నట్లు చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాగు భూములకు రంగనాయకసాగర్ ద్వారా సాగునీరు అందజేశామన్నారు. ఈ యేడు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో యాసంగి పంటకు సరిపోయే నీరు రిజర్వాయర్ లో లేక రైతాంగం ఆందోళనకు గురవుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని వెంటనే మిడ్ మానేరు నుంచి 1.50 టిఎంసి నీటిని రంగనాయక సాగర్‌కు వచ్చేవిధంగా పంపింగ్ చేయాలని లేఖ ద్వారా మనవి చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.





వ్యక్తిగత చాంఫియన్ సూర్యచరిష్మకు పతకాన్ని అందిస్తున్న దృశ్యం

# అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నీ అగ్రస్థానంలో సూర్యచరిష్మ

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాత వార్త :** విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటు ముగింపోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ నెల 12న ప్రారంభమైన టోర్నమెంటులో 25 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 325 మంది క్రీడాకారులు పాల్గొనగా వివిధ విభాగాల్లో విజేతలకు జిల్లా జాయింట్ కలెక్టర్ డా పి సంపత్ కుమార్, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ పి అంకమ్మ చౌదరి, ఏపి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి భానుమూర్తిరాజు, టోర్నమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ వి రవికాంత, పీబీ సిద్దర్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ వెంకటేశ్వర్లు, టోర్నమెంటు నేషనల్ అబ్జర్వర్ రాజురాణా తదితరులు పతకాలను ప్రదానం చేశారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు. సిద్దార్ధ మహిళా కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న టి సూర్య చరిష్మ బాలికల వ్యక్తిగత విభాగంలో తొలిస్థానంలో నిలిచారు. క్రీడోత్సవ ముగింపు కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా ఎస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ విజయవాడ జాతియస్థాయిఅండర్-19 బ్యాడ్మింటన్ టోర్న మెంటుకు ఆతిధ్యమివ్వడం, టోర్నీ విజయవంతం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ పి అంకమ్మ చౌదరి మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగున్న అత్యుత్తమ ప్రతిభను వెలికితీసేందుకు వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీలు దోహదం చేస్తాయన్నారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి భానుమూర్తిరాజు మాట్లాడుతూ టోర్నీని విజయవంతం చేయడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుతెలియజేస్తున్నట్లు తెలిపారు. టోర్నమెంటు కన్వీనర్ సి.శివ సత్యనారాయణరెడ్డి, ఏపీ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శికేవీ రాధాకృష్ణ తదితరులు టోర్నీ విజయవంతానికి కృషిచేశారన్నారు. విజయవాడలో అండర్-19 బ్యాడ్మిం టన్ టోర్నీ విజయవంతం కాగా త్వరలో కాకినాడలోఅండర్-19 టెన్నిస్ టోర్నమెంటు, రాజం పేటలో అండర్-14 బాలికల కబడ్డీ టోర్నీలు జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిఫరీ ఎస్.జిలానీ బాషీ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణంతో నష్టపోతున్నాం

## ఆటోడ్రైవర్ల తెలంగాణ వ్యాప్త ఆందోళన

## జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆటో డ్రైవర్ల పాలిట శాపంగా మారింది. ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కారణంగా మహిళలు ఎవరూ గతంలో మాదిరిగా ఆటోలను ఆశ్రయించడం లేదు. దీంతో ఆటో డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన బాట పట్టారు.

ఎన్నో ఏళ్లుగా ఆటోలనే నమ్ముకుని జీవిస్తున్న తాము జీవనోపాధి కోల్పోయామనీ, ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ఎక్కువగా ఆటో ఎక్కుతారనీ, ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంతో రోజుకు రూ.200 కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకానికి తాము ఎలాంటి వ్యతిరేకం కాదనీ, ఈ స్కీంతో నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రతీ ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.15 వేలు జీవన భృతి కల్పించాలన్నారు. అలాగే, ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు ఉచిత విద్యా విధానం అమలులోకి తీసుకు రావాలని కోరారు. ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలం నిర్మాణం కోసం అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించారు.

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుంచి రుణాలు తీసుకుని ఆటోలు కొనుగోలు చేశామనీ, ఇప్పుడు ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత ప్రయాణ సౌకర్యంతో నెలవారీ లోన్లు ఎలా చెల్లించాలని ప్రశ్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకానికి తాము వ్యతిరేకం కాదనీ, ఆ పథకం కారణంగా నష్టపోతున్న తమను ఆదుకోవాలని మాత్రమే తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆటో డ్రైవర్లు స్పష్టం చేస్తున్నారు.

# 30న జాతీయ లోక్‌అదాలత్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** వాయిదా పడిన జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 30న శనివారం నిర్వహించాలని నిర్ణయిం చారు. ఈ నెల 9న నిర్వహించాల్సి ఉండగా వాయిదా పడింది. పెండింగ్ కేసులు పరిష్కరిం చుకోదల్చిన వారు హైకోర్టు న్యాయసేవల సంస్థ కార్యాయాన్ని సంప్రదించాల్సి ఉంటుంది. తిరిగి 30న జరగనున్న లోక్ అదాలత్‌కు కార్మిక వివాదాలు, జరిమానా విధించదగ్గ క్రిమినల్ కేసు లు, వివాహవివాదాలు (విడాకులు తప్ప), భూసే కరణ కేసులు, సర్వీస్‌కు సంబంధించిన కేసు లను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలని హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటి కార్యదర్శి సర్క్యులర్ జారీ చేశారు.

# మంథని ప్రజలకు రుణపడి ఉంటా

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికి న్యాయం

## టిఎస్ మంత్రి శ్రీధర్‌బాబుకు మంథనిలో ఘనస్వాగతం



మోటర్‌సైకిళ్లతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** తనపైన తన కుటుంబంపైన నమ్మకంతో తనను 5వసారి ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నియోజకవర్గం ప్రజలను తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలన్నింటిని నెరవవేర్చే విధంగా పనిచేస్తానని మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా మంథని కి వచ్చిన సందర్భంగా ఆయనకు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మంథని నియోజకవవర్గం ప్రారంభం గొల్లపల్లి నుండి మంథని వరకు కాంగ్రెస్ నాయకులు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా మంథని మండలంలోని అక్కెపల్లి నుండి కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్‌బాబును భారీ కాన్వాయి ద్వారా మోటర్‌సైకిళ్లతో ర్యాలీగా మంథనికి తీసుకువచ్చారు. మంథపట్టణంలోని పెట్రోల్‌బంక్ నుండి పట్టణంలోని గాంధీచౌక్ వరకు వేలాది మంది కార్యకర్తలు ఆయనకు భారీ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన అంబేడ్కర్ చౌరస్తాలో కార్యకర్తలు అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు.

మంథని నియోజకవర్గం ప్రజలకు తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని వారు తనపైన తన కుటుంబం పైన చూపిన అభిమానాన్ని మరువలేమన్నారు. తనకు మంథని నియోజకవర్గం ప్రజలకు సేవ చేసుకునే అవకాశం 5వ సారి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో అధికార పార్టీవారు చేసిన విధంగా కాం గ్రెస్ నాయకులు కార్యకర్ _లు వ్యవహరించరని ప్రజల అభిమానాన్ని చూరగోనే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ఉంటాడన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి అధికారులు పూర్తిగా సహాకరించాలన్నారు. ఎన్నికల సమయంలో కాం గ్రెస్‌పార్టీ చెప్పిన ఆరుగ్యారెంటీ పథకాల్లో కా ం గ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండు పథకాలను అమలు చేసిందన్నారు. అదేవిధంగా కాం గ్రెస్ పార్టీ చెప్పిన విధంగా అన్ని పథకాలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణలో గతంలోలాగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మపాలన ఉంటుందన్నారు. ప్రజలు మెచ్చే విధంగా కాంగ్రెస్ పాలన ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో మంథని నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామిలను అన్నింటిని నెరవేరుస్తామన్నారు. రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గమునకు మంచి రోజులు వస్తాయని ఆయన అన్నారు. తన ఎన్నికకు సహాకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మంథని మండల అద్యక్షుడు అయిలి ప్రసాద్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఎఐఎస్‌ఎఫ్ ఇన్‌ఛార్జీగా అశోక్ స్టాలిన్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఇన్‌చార్జీగా తెలంగాణకు చెందిన నద్దునూరి అశోక్ స్టాలిన్‌ను నియమిస్తూ ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అశోక్‌స్టాలిన్ ప్రస్తుతం ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడుగా కొనసాగు తున్నారు. ఈ నెల 16, 17 తేదిల్లో ముంబైలోని భూపేష్‌గుప్తా భవన్‌లో జరిగిన సంఘం జాతీయ సమితి సమావేశాల్లో రెండు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు స్టాలిన్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఇన్‌ఛార్జీగా నియమించిన జాతీయ కౌన్సిల్‌కు సహకరించిన తెలంగాణ రాష్ట్ర సమితికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా మరిన్ని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించే విధంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర సమితులను పటిష్టంగా తయారు చేయడంతోపాటు దేశంలో ఏఐఎస్‌ఎఫ్‌ను బలమైన శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. అశోక్ స్టాలిన్ నియామకం పట్ల ఏఐఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు.



మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర ఎంపిటిసిల సంఘం ప్రతినిధులు

# నిధులు, విధులు అధికారం లేక ఇక్కట్లు

## మా సమస్యలు చెప్పుకునేందుకు సమయం ఇవ్వండి


## టిఎస్ మంత్రి సీతక్కకు రాష్ట్ర ఎంపిటిసి సంఘం వినతి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** అనేక సంవత్సరాలుగా నిధులు, విధులు, అధికారాలు లేక గ్రామాల్లో సమస్యలను ఎదుర్కొంటు న్నామని, తమ సమస్యలను చెప్పుకునేందుకు సమయమివ్వాలని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం కోరింది. ఆదివారం రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ నేతృత్వంలో ప్రతినిధి బృందం మంత్రిని కలిసి అభినందించింది. కుమార్‌గౌడ్ మాట్లా డుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపీటీసీలకు ఎలాంటి నిధులు లేక గ్రామాల్లో తెలెత్తుకోలేని పరిస్థితి నెలకొంద న్నారు. అలాగే గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీటు కేటాయింపు, స్కూళ్లలో జెండా ఎగురవేసే అవకాశం ఎంపీటీసీలు కేటాయిం చాలన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ తప్పకుండా సభ్యులతో చర్చిస్తానని, సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్, ఉపాధ్యక్షుడు మాణిక్యరెడ్డి, కార్యవర్గసభ్యులు గడ్డ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పివిపై హరీశ్‌రావు ప్రేమ ఆశ్చర్యకరం

## కాళేశ్వరం ప్రాజెక్టును టూరిస్ట్ స్పాట్ చేసింది బిఆర్ఎస్సే

## కెఎల్ఐపి అక్రమాలపై విచారణకు సిఎం రేవంత్ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



ఆదివారం హైదరాబాద్‌లో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహారావు కాంగ్రెస్ వాది అని అలాంటి వ్యక్తిపై మాజీమంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో ప్రేమ వలకపోసి మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి అన్నారు.

ఆదివారం హైదరాబాద్‌లో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ పివి సిఎంగా, పిఎంగా పనిచేశారని ఆయన ఏ పదవి చేపట్టిన ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. పివి అంతమయాత్ర హైదరాబాద్‌లో చేపట్టాలని కుటుంబ సభ్యులే కోరారని, అన్ని లాంఛనాలతో గౌరవ వందనాలతో చేశారని ఆయన తెలిపారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతల విమర్శలు చేయడం బాధకరమని అన్నారు. ఉద్యమ పార్టీ అని చెప్పుకేన బిఆర్ఎస్ నేతలు ఏపి అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా మౌనంగా వున్నారని జీవన్‌రెడ్డి విమర్శించారు. భద్రచలానికి చెందిన ఏడు మండలాలు కోల్పో యామని, స్వార్థ పూరిత రాజకీయాల కోసం ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ఈ విధంగా మాట్లాడు తున్నారని అన్నారు. సీలేరు పవర్ ప్రాజెక్టు కోల్పోవడానికి కెసిఆర్ నైతిక బాధ్యత వహిం చాలని డిమాండ్ చేశారు. ఎన్టీపిసి ద్వారా నాలుగువేల మెగావాట్లా విద్యుత్ పొందే హక్కు వుందని అన్నారు. 2600 మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో కేంద్రంపై ఒత్తిడి తేలేకపోయారని ఆరోపించారు. ఐటిఐఆర్ తేవడంలో విఫలమయ్యారు. విభజన చట్టం హక్కు లను సాధించడంలో ఫెయిలయ్యార న్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును టూరిస్ట్ స్పాట్‌గా చేసిందే బిఆర్ఎస్ అని, కాళేశ్వరం అవినీతి బయట పెడుతున్నామన్నారు. కాళేశ్వరం లిఫ్ ఇరిగేషన్ అక్రమాలపై విచారణ జరపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ఒక శుభ పరిణామం అని జీవన్‌రెడ్డి అన్నారు.

# సిఎంతో చర్చించి న్యాయం జరిగేలా చూడండి

## టిజెఎస్ అధ్యక్షుడు కోదండరామ్‌కు రివర్షన్ ఇంజినీర్లు వినతి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** టిఎస్ ట్రాన్స్‌కో, జెన్‌కోలో వెనక్కి తీసుకున్న ఇంజనీర్ల ప్రమోషన్లను పునరుద్దరించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి తమకు నా యం జరిగేలా చూడాలని రాష్ట్ర విద్యుత్ శాఖ రివర్షన్ ఇంజనీర్ల జేఏసీ టిజెఎస్ అధ్యక్షులు కోదండరాంను కోరింది. ఈ మేరకు ఆదివారం కోదండరాం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అంద జేసింది. ఈ సందర్బంగా ఇంజనీర్లు తమ గోడును వినిపిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, కొన్నాళ్లుకు సంస్థలోని 166 మంది ఇంజనీర్లకు సిఇ, ఎస్ఈ, డిఈ, ఎడిఈలుగా పదోన్నతి కల్పించారన్నారు. 6 నుంచి 8 నెలలు పాటు ఆ పదవుల్లో పని చేశాక ఇచ్చిన పదోన్నతులను వెనక్కి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమ ఆంధోళనను గుర్తించిన గత సిఎండి ప్రభాకర్‌రావు గత సెప్టెంబరు నెల 30వ తేదీన తిరిగి ప్రమోషన్ ఇస్తామని అక్టోబరు 6వ తేదీ వరకు అమలు చేస్తామని ఒప్పుకోవటం జరిగిందన్నారు. అయితే ఇదే సమయంలో ఎలక్షన్ కోడ్ రావటంతో తమ పరిస్థితి మొదటికి వచి ్చందన్నారు. కావున తమ ఆవేదనను గుర్తించి తమకు తగిన నా యం జరిగేలా చూడాలన్నారు.




# తొలివన్డేలో చెలరేగిన టీమిండియా

## 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలుపు



**జోహన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా బోణీ కొట్టింది. అసాధారణ బౌలింగ్‌కు మంచి బ్యాటింగ్ తోడుకావడంతో ఘనవిజయం సాధించింది. ఆదివారం జరిగిన తొలి వన్డేలో సమిష్టిగా రాణించిన భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 116 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్‌సింగ్ 37 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీస్తే ఆవేశ్‌ఖాన్ 27 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు. సఫారీ బానయటర్లలో ఆండిలే పెహ్లుక్వాయో49 బంతుల్లో మూడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 33, టోనీ డిజోర్జ్ 22 బంతుల్లో రెండుఫోర్లు, రెండు సిక్స్‌లతో 28 పరుగులుచేసి టాప్ స్కోరర్లుగా నిలిచారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 16.4 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసి 200 బంతులు మిగిలి ఉండగానే గెలిచింది. రుతురాజ్‌గైక్వాడ్ ఐదు పరుగులతో విఫలంఅయినా అరంగేట్రప్లేయర్ సాయి సుదర్శన్ 43 బంతుల్లో 9 ఫోర్లతో 55 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ 45 బంతుల్లో ఆరుఫోర్లు, సిక్స్‌తో 52 పరుగులతో ఇద్దరూ అర్ధసెంచరీలుచేసారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్, ఆండిలో పెహ్లుక్వాయో తలో వికెట్‌తీసారు. ఐదు వికెట్లతో విజయంలో కీలకంగా నిలిచిన అర్ష్‌దీప్ సింగ్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలోనిలిచింది. ఇరుజట్లమధ్య రెండో వండే మంగళవారం జరుగుతుంది. స్వల్పలక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ఐదు పరుగులతోముల్డర్ వికెట్లముందు బోల్తాకొట్టించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్,మ రో ఓపెనర్ సాయుసుదర్శన్‌తోకలిసి అప్రమత్తంగా ఆడాడు. భారత్ పవర్‌ప్లేలో వికెట్ నష్టానికి 61 పరుగులుచేసింది. ఇదేజోరును కొనసాగించిన ఈ ఇద్దరుజోడీ వేగంగాపరుగులు అందుకుంది. సాయిసుదర్శన్ 41 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేస్తే అయ్యర్ 44 బంతుల్లోఅర్ధసెంచరీచేసాడు. విజయానికి ఆరుపరుగుల దూరంలో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో శ్రేయస్ అయ్యర్ క్యాచౌట్ కాగా తిలక్‌వర్మ ఒకే ఒక్క పరుగుచేసి సాయిసుదర్శన్ విజయలాంఛనం పూరినతచేసాడు.



# నిన్న షమీ, నేడు ఇషాన్ టెస్టుసిరీస్‌కు దూరం!

**జోహన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌ప్రారంభానికి ముందు భారత్ మరో కీలక ఆటగాడు దూరం అవుతున్నాడు. ఇషాన్‌కిషన్ కూడా రెండు టెస్టుల సిరీస్‌కు అందుబాటులో ఉండలేనని బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో ఆతడికివిశ్రాంతినిచ్చిన మేనేజ్‌మెంట్ తెలుగు కుర్రాడుకెఎస్‌భరత్‌కు ఛాన్స్ ఇచ్చింది. ఇషాన్‌స్థానంలో భరత్‌ను ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ముందురోజే షమీ ఫిట్‌నెస్ నిరూపించుకోలేకపోవడంతో టెస్టు సిరీస్‌కు దూరం అయ్యాడు. ఇషాన్‌కిషన్ దూరం కావడానికి కారణాలను బిసిసిఐ వెల్లడించలేదు. వ్యక్తిగత కారణాలవల్ల దూరం అవుతున్నట్లుమాత్రమే వివరణ ఇచ్చింది. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కోసం ఎంపికచేసిన టీమ్‌నుంచి విడుదలచేయాలని టీమిండియా యువ ఆటగాడు ఇషాన్‌కిషన్ బిసిసిఐకి రిక్వెస్టు పెట్టాడు. వ్యక్తిగత కారణాలతోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. దీనితో ఇషాన్‌ను టెస్టు టీమ్‌నుంచి తప్పించింది. ఆతడిస్థానంలో కెఎస్‌భరత్‌ఉ ఎంపికచేసాం. భరత్ త్వరలోనే జట్టుతో చేరతాడని బిసిసిఐ ప్రకటన జారీచేసింది. డిసెంబరు 26 నుంచి 30 వరకూ జనవరి మూడునుంచి ఏడో తేదీవరకూ టెస్టుమ్యాచ్‌లుంటాయి. ఇక టెస్టు సిరీస్‌కు రోహిత్‌శర్మ కెప్టెన్సీలో శుభ్‌మన్‌గిల్,యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, సిరాజ్,ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, కెఎ స్‌భరత్‌లు ఉంటారు.

# పెర్త్ తొలిటెస్టులో కుప్పకూలిన పాకిస్థాన్

## 360 పరుగుల తేడాతో ఆసీస్ విక్టరీ



**పెర్త్:** పాకిస్థాన్‌తోజరిగిన తొలిటెసు ్టలో ఆస్ట్రేలియా 360 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే ఆధిక్యంతో నిలిచింది. ఆసీస్ గడ్డమీద పాకిస్థాన్‌కు ఇది వరుసగా 15వ టెస్టు ఓటమి కావడం గమనార్హం. పాక్‌చివరిసారిగా 1995లో సిడ్నీ వేదికగా జరిగిన టెస్టులో ఆసీస్‌ను ఓడించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 487 పరుగులకు ఆలౌట్ అయింది. కెరీర్‌లో చివరి టెస్టు సిరీస్ ఆడుతున్న డేవిడ్ వార్నర్ 164 పరుగులు భారీ శతకంచేయగా మిచెల్‌మార్ష్ 107 బంతుల్లో 90 పరుగులు, ఖవాజా 41, హెడ్ 40 పరుగులతో రాణించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 271 పరుగులకే ఆలౌట్ అయింది. టాప్ బానయటర్లు షఫీక్ 42, ఇమామ్ ఉల్ హక్ 62, మసూద్ 30 పరుగులతోరాణించారు. ఒకదశలో 133/3తో పర్వాలేదనిపించేలా కనిపించిన పాకిస్థాన్‌జట్టు తర్వాత వరుసగా వికెట్లు నష్టపోయింది. మాజీ కెప్టెన్ బాబర్ 54 బంతుల్లో 21 పరుగులుమాత్రమే చేసాడు. ఆఘా సల్మాన్ 76 బంతుల్లో 28 పరుగులుచేసి అజేయంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 216 పరుగులు ఆధిక్యం సంపాదించిన ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 233/5 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఖవాజా 90 పరుగులుచేయగా వార్నర్ డకౌట్ అయ్యాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కొద్దిలో సెంచరీ మిస్‌చేసిన మిచెల్‌మార్ష్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 68 బంతుల్లో 63 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

450 పరుగులలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి వచ్చిన పాక్ 89 పరుగులకే కుప్పకూలింది. సౌద్‌షకీల్ చేసిన 24 పరుగులే ఆజట్టుకు అత్యధిక స్కోరు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్‌లు తలో మూడు వికెట్లు తీస్తే స్పిన్నర్ నాథన్‌లియాన్ రెండు వికెట్లు తీసాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఒక వికెట్ పడగొట్టాడు. మిచెల్‌మార్ష్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది. తొలి ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసారు. దీనితో నాలుగోరోజే మ్యాచ్‌ముగిసింది. ఈ టెస్టులో ఐదు వికెట్లు తీసిన నాథన్ లియాన్ టెస్టుల్లో 500 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన రెండో ఆఫ్‌స్పిననర్, ఓవరాల్‌గా ఎనిమిదవ బౌలర్ లియాన్‌కావడం విశేషం. మెల్‌బోర్న్ వేదికగా ఈనెల 26న పాక్ ఆసీస్ మధ్య బాక్సింగ్‌డే టెస్టు ప్రారంభం అవుతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.